# జాతీయ పంచాయతీ అవార్డుల ఎంపికకు వివరాలు అప్లోడ్ పూర్తి

**-వాటిని ఫ్రీజ్ చేసినట్లు ప్రకటించిన జిల్లా కలెక్టర్ హరీశ్**

**-జిల్లాలోని 61 గ్రామపంచాయతీల వారీగా 9అంశాలపై వివరాల నమోదు**

**-ఊపిరి పీల్చుకున్న పంచాయతీ అధికారులు, సిబ్బంది**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి నవంబరు 4, ప్రభాతవార్త**

జాతీయ పంచాయతీ అవార్డులకు జిల్లా వ్యాప్తంగ 61 గ్రామ పంచాయతీలకు సంబంధించి ప్రతి గ్రామ పంచాయతీ నుంచి తొమ్మిది రకాల అంశాలపై వివరాలను నమోదు చేయటం పూర్తి జరిగినట్లు మేడ్చల్ జిల్లా కలెక్టర్ హరీశ్ ప్రకటించారు. శుక్రవారం మేడ్చల్ జిల్లా వ్యాప్తంగ అన్ని గ్రామపంచాయతీల వివరాల నమోదు ప్రక్రియ అప్లోడ్ పూర్తి కావటంతో జిల్లా కలెక్టర్ ప్రకటించారు. జిల్లా కలెక్టర్ సమక్షంలో వాటికి సంబంధించి ప్రశ్నలు,జవాబుల పత్రాలు ఫ్రీజ్ జాతీయ పంచాయతీ అవార్డులు (ఎన్పిఏ)లో భాగంగ జిల్లా కలెక్టరేట్లోని ఛాంబర్లో జిల్లాకు సంబంధించిన అవార్డుల థీమ్లు, ప్రశ్నా,జవాబు పత్రాలను జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ఫ్రీజ్ చేశారు. జిల్లాలోని 61 గ్రామపంచాయతీలలో 9రకాల థీమ్లకు సంబంధించి అన్ని విభాగాలలో సంబంధిత ప్రశ్నలకు జవాబులతో అప్లోడ్ చేసి ఫ్రీజ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ జాన్ శ్యాంసన్, జిల్లా పంచాయతీ అధికారి రమణమూర్తి, డివిజనల్ పంచాయతీ అధికారి స్మిత, పాల్గొన్నారు. అయితే గత నెల రోజుల నుంచి ప్రతి గ్రామపంచాయతీ నుంచి 9అంశాలపై వివరాలను సేకరించి నమోదు చేయటంతో జిల్లా అదనపు కలెక్టర్ జాన్శ్యాంసన్ పర్యవేక్షణలో గ్రామపంచాయతీల బిల్కలెక్టర్లు, పంచాయతీ కార్యదర్శిలు, ఎంపిఓలు, ఎంపిడిఓలు, డిఎల్పిఓ, డిపిఓ, జడ్పీసిఇఓ వరకు అధికారులు అంతా జాతీయ పంచాయతీ అవార్డుల ఎంపికకు సంబంధించి వివరాలు సేకరించి నమోదు చేయటంలో నిమగ్నం కావటం జరిగిన సంగతి తెలిసిందే. దీంతో గ్రామపంచాయతీలకు సంబంధించి గ్రామ పంచాయతీ అధికారులు,సిబ్బంది, మండల, డివిజన్, జిల్లా అధికారులు అంతా ఊపిరి పీల్చుకున్నారు. గ్రామపంచాయతీల్లో, కలెక్టరేట్లోనూ, జడ్పీలోనూ వివరాలను నమోదు చేసే పనిలో వారు నిమగ్నం కావటం జరిగింది. ఎట్టకేలకు నమోదు, అప్లోడ్, ఫ్రీజ్ ప్రక్రియలు పూర్తి కావటంతో ఇక సంబంధిత అధికారులు అందుబాటులో ఉండనున్నారని చెప్పవచ్చు.

# బాధిత రైతులకు న్యాయం చేయాలి

**శామీర్పేట, నవంబరు 4, ప్రభాతవార్త**

కేశ్వాపూర్ రిజర్వాయర్ నిర్మాణం కోసం జరుగుతున్న భూసేకరణలో కబ్జాలో ఉన్న బాధిత రైతులకు ప్రభుత్వం న్యాయం చేయాలని మూడుచింతలపల్లి మండల తహసీల్దార్ వాణిరెడ్డిని కేశ్వాపూర్ గ్రామ సర్పంచు ఇస్తారితో పాటు గ్రామ బాధిత రైతులు కోరారు. శుక్రవారం మూడుచింతలపల్లి మండలంలోని కేశ్వాపూర్ గ్రామానికి చెందిన పలువురు రైతులు తాము కబ్జాలో ఉండి సాగుచేసుకుంటున్న భూములు కేశ్వాపూర్ రిజర్వాయర్లో కోల్పోతున్నందున ఆ భూములపై ఆధార పడినవారికి న్యాయం చేయాలని కోరారు. అయితే కేశ్వాపూర్ సర్వేనెంబరు 118లో ఫారెస్ట్లో రైతులు సుమారు 75ఎకరాలు, సర్వేనెంబరు 54లో సుమారు 25ఎకరాలలో కబ్జాలలో ఉన్న రైతులకు పట్టాదారు పాసుబుక్స్ లేవని, న్యాయం చేయాలని కోరారు. 118సర్వేనెంబరులో కబ్జాలో 25ఎకరాల్లో ఉన్న రైతులకు న్యాయం చేయాలని అన్నారు. యాకుత్పూర గ్రామ రెవెన్యూ పరిధిలోని సర్వేనెంబరు 72,74లకు సంబంధించిన రైతుల పేర్లు కొందరివి జాబితాలో రాలేదని, కొంత మంది విస్తీర్ణం తేడా వచ్చినట్లు కలెక్టర్ పంపించిన నోటీసులో పేర్లు విస్తీర్ణం తేడాలు వచ్చినట్లు తహసీల్దార్ న్యాయం చేయాలని వారు కోరారు. కేశ్వాపూర్ గ్రామ సర్పంచు బుడిగె ఇస్తారి కేశ్వాపూర్ గ్రామ భూముల బాధిత రైతుల సమస్యలను తహసీల్దార్కు వివరించారు. దీనికి తహసీల్దార్ వాణిరెడ్డి స్పందించి సమస్యలను పై అధికారుల దృష్టికి తీసుకవెళతామని, చర్చించి పరిష్కరించటానికి తగు కృషి చేస్తామని చెప్పినట్లు వారు పేర్కొన్నారు.



మూడుచింతలపల్లి మండల తహసీల్దార్ను కలిసిన కేశ్వాపూర్ గ్రామ సర్పంచు, బాధిత రైతులు

రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

వార్త

# కలపను అక్రమంగా తరలిస్తున్న డీసీఎం పట్టివేత...

-కేసు నమోదు చేసిన అటవీశాఖ అధికారులు

**దౌల్తాబాద్, నవంబర్ 4, ప్రభాతవార్త:** వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గంలోని దౌల్తాబాద్ మండలం చెల్లాపూర్ గ్రామ శివారులో కలపను డీసీఎంలో లోడ్ చేసి తరలిస్తున్న డీసీఎంను శుక్రవారంరోజు కొడంగల్ అటవీశాఖ అధికారి రతన్సింగ్ డీసీఎంను పట్టుకొని స్వాధీనం చేసుకొని డీసీఎం డ్రైవర్పై కేసు నమోదు చేశామన్నారు. మండలంలోని గుండాల్ గ్రామానికి చెందిన అశోక్ అనే వ్యక్తి కలపను అక్రమ రవాణా చేస్తున్నాడని అటవీ శాఖ అధికారులు తెలిపారు. అక్రమంగా కలప తరలిస్తే కటిన చర్యలు తప్పవని హెచ్చరించారు.



అక్రమంగా కలప తరలిస్తున్న టీసీఎం పట్టుకున్న అటవీశాఖ అధికారులు

# అమ్మిన భూములకు అడ్డు తగులుతున్న రియల్టర్లు, భూస్వాములు



**✷ రెవెన్యూపై అవగాహన లేని ఎస్సైలు ✷ రెవెన్యూ, పోలీస్ శాఖల మధ్య సమన్వయ లోపం ✷ ఏళ్లనాటి బాటలను దున్నేస్తున్న భూ బకాసురులు**

**రంగారెడ్డిజిల్లా ప్రతినిధి, హైదరాబాద్, నవంబర్ 4, (ప్రభాతవార్త) :**

దళితులు, పేద వ్యవసాయ రైతుల భూములను స్వాహా చేయడానికి అనేక చోట్ల కొంత మంది భూ స్వాములు, రియాల్టర్లు, కొంత మంది సర్పంచులు, ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు ఎవరికీ వారే అందినకాడికి దోచుకోవడానికి విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ సంఘటనలు రంగారెడ్డి జిల్లాలోని అనేక ప్రాంతాల్లో ఈ మధ్య కాలంలో మరి పెరిగిపోతున్నాయి. భూములు అమ్మకపోయిన, తమకు అనుకూలంగా వ్యవహరించకపోయిన రైతులను ఇబ్బందులకు గురిచేయడానికి స్థానికంగా భూములకు ఉన్న నక్షా బాటలను జేసీబీలతో అడ్డంగా తొవ్వుతున్నారు. ఇదేమిటని ప్రశ్నిస్తే పైగా ఎదిరించి రకరకాల వేదింపులకు గురిచేస్తున్నారు. జిల్లా పరిధిలోని వ్యవసాయ భూములకు రెవెన్యూ వ్యవస్థ ఏర్పాడినప్పటి నుంచి నక్షా బాటలతో పాటు వాటికి అనుసందానంగా ఉన్నా లింకు పిల్ల బాటలు, పానాదులు తెలంగాణ వ్యాప్తంగా కొనసాగుతున్నాయి. గ్రామాల వారిగా ఉన్న రెవెన్యూ నక్షాలో ప్రధానంగా కొన్ని లింక్ బాటలను చూపించారు తప్ప ఈ లింకు బాటలకు కొత్తగా 35 నుంచి 40 సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసుకున్న బాటలను రెవెన్యూ నక్షాల్లో పొందపరచకపోవడాన్ని ఆసరాగా తీసుకుంటున్న భూస్వాములు, రియాల్టర్లు, రాజకీయ నాయకులు దళితులకు ఉన్న బాటలను అడ్డుకుంటూ సమస్యలను సృష్టిస్తున్నారు. గత 20, 30 సంవత్సరాల క్రితం ఎకరాకు పదివేలు, 20వేలు, ఉన్న భూమికి నేడు కోట్లాది రూపాయలు పెరగడంతో ఆ భూములను అతితక్కువ ఖరీదుకు చేజిక్కించుకోవడానికి రాజకీయ నాయకులు, రియాల్టర్లు కుమ్మకై ఇలాంటి సమస్యలను సృష్టిస్తున్నారు. ఈ బాటల సమస్యలపై తరచుగా వందలాది మంది రైతులు పోలీస్ స్టేషన్లను ఆశ్రయిస్తున్నారు. ఈ బాటలపై సమగ్ర దర్యాప్తు చేయాల్సిన ఎస్సైలకు రెవెన్యూ శాఖ పై అవగాహన లేకపోవడంతో మరిన్ని ఇబ్బందులను రైతులు ఎదుర్కొంటున్నారు. రాచాకొండ, సైబరాబాద్ కమీషనరేట్ పరిధిలోని గ్రామీణ ప్రాంతాల్లో కొత్తగా వచ్చిన ఎస్సైలకు అవగాహన లేకపోవడం రెవెన్యూ శాఖల్లో భూముల లింకులు, ఆయా భూములకు పాతకాలం బాటలపై సమగ్ర దర్యాప్తు నిర్వహించకుండా ఎస్సైలు తూతూ మంత్రంగా విచారణ నిర్వహిస్తు భూ స్వాములకు, రియాల్టర్లకు వత్తాసు పలుకుతున్నారు. రెవెన్యూ శాఖలో పహాణీ, చౌపోట్ల, ఖాసర, పాసుబుక్కుల వంటి వాటిపై అవగాహనతో పాటు ఎమ్మార్వో, సబ్రిజిస్ట్రార్ కార్యాలయల్లో భూముల కొనుగోలులో భూములు ఎవరి నుంచి ఎవరికి రికార్డు పరంగా ఎవరికి మార్పులు జరియాన్న విచారణ జరుపకుండా భూములు అమ్ముకున్న వారికి ధరణిలో పాసుబుక్కులు వచ్చివి అన్న నేపంతో కేవలం ఆన్లైన్లో చూసి రెవెన్యూపై అవగాహన లేని పోలీసులు 30, 40 సంవత్సరాలుగా ఉన్న రైతులను వేదింపులకు గురి చేస్తున్నారు. ఈ సంఘటనలు ఈ మధ్య కాలంలో జిల్లాలోని ఇబ్రహీంపట్నం, కందుకూరు, మహేశ్వరం, షాద్నగర్, ఆమనగల్లు, కడ్తాల్, చేవెళ్ల తదితర పోలీస్ స్టేషన్ల పరిధిలోని పాటు పహాడీషెరీఫ్, శంషాబాద్ ప్రాంతాల్లో ఈ బాటల పంచాయతీ జోరుగా కొనసాగుతున్నాయి. వీటిపై రెవెన్యూ, పోలీస్ శాఖలు సమన్వయంతో ఈ భూములకు ఎన్ని సంవత్సరాల నుంచి బాటలు ఉన్నాయన్న సమగ్ర విచారణ జరిపి రైతులకు న్యాయం చేయాలని పలు గ్రామాల రైతులు, ప్రజాసంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు.



# సంక్షేమ పథకాలతో పేదల జీవితంలో వెలుగులు

**-కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి**

**-మేడ్చల్లో కళ్యాణలక్ష్మీ, షాదిముభారక్ చెక్కుల పంపిణి**

**మేడ్చల్, నవంబర్ 4. ప్రభాతవార్త :**

రాష్ట్ర ప్రజలు తలెత్తుకుని ఆత్మగౌరవంతో బతుకాలని రాష్ట్రంలో టీఆర్ఎస్ ప్రభుత్వం దేశంలో ఎక్కడా లేని సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి పేదల బతుకుల్లో వెలుగు నింపిందని కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి అన్నారు. మేడ్చల్ మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం మేడ్చల్ మండల, మేడ్చల్, గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీల పరిధిలోని 37 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మీ, షాదిముభాకరక్ చెక్కులను మంత్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విదంగా తెలంగాణ సాదించుకున్న అనంతరం రాష్ట్రంలో వినూత్న పథకాలను సీఎం కేసీఆర్ అమలు చేసి ఆదర్శ రాష్ట్రంగా నిలిపారని అన్నారు. పుట్టిన పసి పాప నుంచి వృద్దుల వరకు లబ్ది చేకూరే విదంగా రాష్ట్రంలో పథకాలు అమలవుతున్నాయన్నారు. పేదింటి ఆదబిడ్డ పెండ్లి చేయడానికి తల్లిదండ్రులకు భారం కాకూడదనే ఉద్దేశ్యంతో కళ్యాణలక్ష్మి, షాదిముభారక్ పథకాన్ని అమలుపర్చి ఆడిబిడ్డ పెండ్లికి రూ 1 లక్ష 116 లను అందజేస్తు సీఎం ఆదుకుంటున్నారని తెలిపారు. ఈ పథకం ద్వారా ఎంతో మంది లబ్ధిపొంది వివాహన్ని సంతోషంగా జరుపుకుంటున్నారని అన్నారు. ఇక మునుగోడులో ప్రభుత్వ పథకాలే టీఆర్ఎస్కు విజయం అందించబోతున్నాయని అక్కడి ప్రజలంతా టీఆర్ఎస్కు మద్దతుగా నిలిచారని అన్నారు. కుట్రలు, కుతంత్రాలతో బిజెపి గెలువాలని చేసిన ప్రయత్నం వృదా అవడం కాయమని ఆరోపించారు. దొడ్డిదారిన చేస్తున్న కుయుక్తులు చెల్లవని, రాష్ట్ర ప్రభుత్వాన్ని కూల్చడానికి చేపట్టిన చర్యలను ప్రజలంతా గమిస్తున్నారని అన్నారు. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుని లబ్ధిపొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ ఎంపిపి రజిత రాజమల్లారెడ్డి, జడ్పిటిసి శైలజ విజయనందరెడ్డి, జిల్లా రైతుబందు సమితి అధ్యక్షుడు నందారెడ్డి, వైస్ ఎంపిపి వెంకటేష్, మాజి జడ్పిటిసి శైలజ హరినాథ్, మేడ్చల్ మున్సిపల్ చైర్ పర్సన్ దీపిక నర్సింహారెడ్డి, వైస్ చైర్మన్లు రమేష్, ప్రభాకర్, సర్పంచ్ల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు విజయనందరెడ్డి, పిఎసిఎస్ చైర్మన్లు రణదీప్రెడ్డి, సురేష్రెడ్డి, మండల టీఆర్ఎస్ అధ్యక్షుడు దయానంద్ యాదవ్, మున్సిపల్ టీఆర్ఎస్ అధ్యక్షుడు శేఖర్గౌడ్, నాయకులు రాజమల్లారెడ్డి, శ్రీనివాస్రెడ్డి, నర్సింహారెడ్డి, భాస్కర్యాదవ్, గ్రామ సర్పంచ్లు, ఎంపిటిసిలు, మున్సిపల్ కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



కళ్యాణలక్ష్మీ చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన మంత్రి మల్లారెడ్డి

# బాధిత కుటుంబాలకు రూ.25 లక్షల ఎక్స్గ్రేషియా చెల్లించాలి

**-ప్రభుత్వం తరపున జిల్లా కలెక్టర్ స్పష్టమైన హామీ ఇవ్వాలి**

**-మంచన్పల్లి వద్ద ఆందోళన చేపట్టిన గిరిజన నాయకులు,గ్రామస్థులు**



మంచన్పల్లి వద్ద ధర్నా చేస్తున్న గిరిజన నాయకులు,గ్రామస్థులు

**పెద్దేముల్, నవంబరు 4, ప్రభాతవార్త:**

కెరెళ్ళి-బాచారం వద్ద జరిగిన రొడ్డు ప్రమాదంలో మృతిచెందిన బాధిత కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.25 లక్షల ఎక్స్గ్రేషియా చెల్లించాలని మంచన్పల్లి, మదనంతాపూర్ గ్రామాల గిరిజనులు డిమాండ్ చేశారు. శుక్రవారం పెద్దేముల్ మండల పరిధిలొని మంచన్పల్లి వద్ద గిరిజన నాయకులు, తదితరులు రొడ్డుపై బైఠాయించి ఆందోళన చేపట్టారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ఒకే ప్రమాదంలో ఐదుగురు మృతిచెందిన ప్రభుత్వం స్పందించకపోవడం దారుణమని అన్నారు. రొడ్డు ప్రమాదంలో మృతిచెందిన కుటుంబాలను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం తరఫున జిల్లా కలెక్టర్ స్పష్టమైన హమి ఇచ్చేవరకు ధర్నాను విరమించే ప్రసక్తే లేదని తేల్చిచెప్పారు. భాధిత కుటుంబాలకు న్యాయం జరిగే వరకు ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. తాండూరు రూరల్ సిఐ రాంబాబు వారికి నచ్చజెప్పడంతో వారి శాంతించి ధర్నాను విరమించారు. గంట పాటు ధర్నా చేపట్టడంతో ఎక్కడి వాహనాలు అక్కడే నిలిచి పోయి రాకపోకలకు అంతరాయం ఏర్పడింది.

# రాష్ట్రం అన్ని విధాలుగా అభివృద్ధి

**- ఎమ్మెల్యే అంజయ్యయాదవ్**

**షాద్నగర్, నవంబర్ 4, (ప్రభాతవార్త) :** ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రం అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతు దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ అన్నారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఫరూఖ్నగర్ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన కళ్యాణ లక్ష్మీ, షాదిముబారక్ లబ్ధిదారులకు, మున్సిపల్ పరిధిలోని లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ హాజరై లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ... కుటుంబంలో ఆడ పిల్లల పెళ్లిలకు పెద్ద అన్నలా ముఖ్యమంత్రి కేసీఆర్ కళ్యాణ లక్ష్మీ, షాదిముబారక్ చెక్కులను అందజేస్తున్నారని, ఈ పథకం ద్వార ఎంతో మంది నిరుపేదలకు లబ్ది చేకూరుతుందని ఆయన ఆనందం వ్యక్తం చేశారు. బీద ప్రజలు ఒక ఆడపిల్ల పెళ్లి చేయాలంటే ఎన్నో కష్టాలు పడుతారని అలాంటి వారికి ఈ పథకం ఒక వరంలా మారిందని ఆయన అన్నారు. ప్రతి వర్గానికి ముఖ్యమంత్రి కేసీఆర్ న్యాయం చేస్తున్నారని ఆయన కొనియాడారు. నూతనంగా ఏర్పాడ్డ తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ ముఖ్యమంత్రి అయిన తరువాత బంగారు తెలంగాణగా దూసుకుపోతుందని, దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. పక్క రాష్ట్రాలు సహితం ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనను కోరుకుంటున్నారని ఆయన పేర్కొన్నారు.

**దళిత బంధు పథకం కింద ట్రాక్టర్ పంపిణీ**

ఫరూఖ్నగర్ మండల పరిధిలోని లింగారెడ్డిగూడ గ్రామానికి చెందిన జంగయ్యకు దళిత బంధు పథకం కింద మంజూరైన ట్రాక్టర్ను ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ అందజేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ... దళిత బంధు ద్వార చాలా మంది నేడు ఆర్థికంగా స్థిరపడుతున్నారని ఆయన కొనియాడారు. ముఖ్యమంత్రి ఏ పథకం ప్రవేశపెట్టిన అది దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. అనంతరం ట్రాక్టర్ పొందిన లబ్ధిదారుడు ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ను, తదితరులను శాలువాలతో సన్మానించి స్వీట్లు తినిపించాడు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నరేందర్, మాజీ చైర్మన్ విశ్వం, టీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు లక్ష్మణ్నాయక్, లింగారెడ్డిగూడ ఎంపిటీసీ రామకృష్ణ, స్థానిక కౌన్సిలర్లు, వివిధ గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచులు, లబ్ధిదారులు, టీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



లబ్ధిదారుడికి ట్రాక్టర్ను అందజేస్తున్న ఎమ్మెల్యే అంజయ్యయాదవ్.

# అంబరాన్నంటిన సదర్ సంబరాలు

**-గాడిభాయి శివాలయం నుంచి యాదవుల ర్యాలీ -ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యేలు నరేందర్రెడ్డి, జైపాల్ యాదవ్**



సదర్ ఉత్సవాల్లో భాగంగా దున్నలతో యాదవ సంఘం నాయకులు ర్యాలీ



సదర్ ఉత్సవాల్లో ఒగ్గు కళాకారుల ప్రదర్శన

**కొడంగల్ నవంబర్ 4(ప్రభాతవార్త**

కురుమ యాదవులు ప్రతిష్టాత్మకంగా నిర్వహించే సదర్ ఉత్సవ సంబరాలు అంబరాన్నంటాయి. శుక్రవారం రాత్రి యాదవ సంఘం ఆధ్వర్యంలో కొడంగల్లో సదర్ ఉత్సవాలను ప్రారంబించారు. ఉత్సవాలకు ముందు స్థానిక గాడిబాయి శివాలయంలో గొల్ల, కురుమయాదవ సంఘం నాయకులు మధుసుదన్యాదవ్, దాసప్పయాదవ్, రవీంద్రయాదవ్, దౌల్తాబాద్ ఎంపీపీ పటేల్ విజయ్కుమార్ యాదవ్, నరసింహ యాదవ్, మల్లయ్య యాదవ్, కురువ మధుయాదవ్, మణిగిరి రమేష్, గోటికె శ్రీనివాస్, కొడంగల్ మండల సర్పంచ్ల సంఘం అధ్యక్షులు రావులపల్లి సర్పంచ్ రమేష్రెడ్డి తదితరులు పూజలు నిర్వహించి ఉత్సవాలను ప్రారంభించారు. ఉత్సవాలకు హైద్రాబాద్ తదితర ప్రాంతాల నుంచి 4 దున్నలను తీసుకువచ్చారు. హైద్రాబాద్ నుంచి వచ్చిన ముర్రజాతి దున్నతో పాటు పలు దున్నలను ప్రత్యేకంగా ముస్తాబు చేశారు. ఒగ్గు కళాకారుల ప్రదర్శనతో గాడిబాయి శివాలయం నుంచి ప్రారంభమైన ర్యాలీ స్థానిక అంబేద్కర్ చౌరస్తా వరకు ప్రధాన రహదారుల గుండా కొనసాగింది. అంబేద్కర్ చౌరస్తాలో దున్నలతో అలైబలై కార క్రమాలతో పాటు సాంస్రృతిక ఆటాపాటలతో ఘనంగా కొనసాగాయి. అనంతరం అక్కడే దున్నలకు కొడంగల్, కల్వకర్తి ఎమ్మెల్యేలు పట్నం నరేందర్రెడ్డి, జైపాల్యాదవ్లు పూజలు నిర్వహించి మాట్లాడారు. టీఆర్ఎస్ ప్రభుత్వ హయంలో సీఎం కేసీఆర్ యాదవుల సంక్షేమానికి ఎంతో కృషి చేస్తున్నదని అన్నారు. సబ్సీడిపై గొర్రెల పంపిణీ అందిస్తున్నదని చెప్పుకొచ్చారు. సదర్ ఉత్సవాలకు కొడంగల్ పట్టణ పరిసర గ్రామాల ప్రజలతో పాటు బొంరాస్పేట్, దౌల్తాబాద్, కోస్గి, మద్దూర్ తదితర ప్రాంతాల నుంచి యాదవ సంఘం సభ్యులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఈ సందర్బంగా సంఘం నాయకులు మాట్లాడుతూ...యాదవులు ప్రతి సంవత్సరం సదర్ ఉత్సవాల్లో భాగంగా జరుపుకునే కార్యక్రమాన్ని కొడంగల్లో నిర్వహించడం హర్షణీయమన్నారు. సదర్ ఉత్సవాలు రానున్న రోజుల్లో అన్ని ప్రాంతాల్లో విస్తరిస్తు యాదవ సంఘాలను బలోపేతం చేసేందుకు కృషి చేస్తామన్నారు. ప్రభుత్వం యాదవుల సమస్యలను గుర్తించి పరిష్కారానికి కృషి చేసే విధంగా దృష్టికి తీసుకువెళ్ళనున్నట్లు తెలిపారు. రాష్ట్ర రాజధాని హైద్రాబాద్ నుంచి ఇతర ప్రాంతాలకు విస్తరిస్తు యాదవ సంఘం విశిష్టతను తెలియపరిచేందుకు సంఘం తరపున కృషి చేస్తామన్నారు. ఈ సందర్బంగా సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు శ్రీవారి ఆలయంలో కౌశిక ద్వాదశి విశేష పూజలు

**కొడంగల్, నవంబర్ 4(ప్రభాతవార్త**

కొడంగల్ పట్టణంలోని శ్రీవేంకటేశ్వరస్వామివారి ఆలయంలో శనివారం కౌశిక ద్వాదశి సందర్బంగా విశేష పూజలు కొనసాగనున్నట్లు ఆలయ ధర్మకర్తలు, అర్చకులు తెలిపారు. కౌశిక ద్వాదశిను పురస్కరించుకొని వేకువజామున సుప్రభాతం అనంతరం శ్రీదేవి, భూదేవి సమేత ఉగ్ర శ్రీనివాసమూర్తి తిరుచ్చి ఉత్సవం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఉత్సవం అనంతరం ఆస్థాన మండపంలో వేంచేపు చేసి ఆస్థానం నిర్వహించి కౌశిక పురాణం విశిష్టతను భక్తులకు వివరించడం జరుగుతుందన్నారు. శ్రీ ఉగ్ర శ్రీనివాసమూర్తి సంవత్సరంలో ఒకరోజు మాత్రమే బయటకు రావడం జరుగుతుందని అర్చకులు తెలిపారు. తిరుమలలో జరిగే విధంగా స్థానిక శ్రీవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరుగుతాయన్నారు.

# రైతులు యాసంగిలో కుసుమ, శనగ పంటలను సాగు చేసుకోవాలి



కక్కులూర్లో పత్తి పంటను పరిశీలిస్తున్న జిల్లా వ్యవసాయాధికారి

**షాబాద్, నవంబర్ 4, ప్రభాతవార్త :**

రైతులు యాసంగిలో కుసుమ, శనగ పంటలను సాగుచేసుకోవాలని జిల్లా వ్యవసాయాధికారి గీతారెడ్డి తెలిపారు. శుక్రవారం మండల పరిధిలోని కక్కులూరు గ్రామంలో పత్తి, మొక్కజొన్న పంటలను పరిశీలించారు. ఈసందర్బంగా ఆమె మాట్లాడుతూ.... పత్తి పంట ప్రస్తుతం కాయదశ, ముందుగా సాగు చేసినటువంటి పంట కాయ పగిలే దశలో ఉందని, రైతులు గులాబి రంగు పురుగు సోకకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వరి పంట పాలుపోసుకునే దశ నుండి కోత దశ వరకు ఉందని రైతులు వర్షాలు పడని రోజున వరి కోతలు పూర్తి చేసుకోవాలని తెలిపారు. ఈకార్యక్రమంలో ఏఈవో లిఖిత, వీఆర్ఏలు సురేష్, నర్సింలు, రైతులు ఉన్నారు.

# నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**శామీర్పేట, నవంబరు 4, ప్రభాతవార్త :** అలియాబాద్ విద్యుత్ సబ్స్టేషన్ సెక్షన్ పరిధిలోని మజీద్పూర్ విద్యుత్ 11కెవి ఫీడర్కు సంబంధించి అవసరం ఉన్న చోట చెట్ల కొమ్మలు కటింగ్ పనుల కారణంగ శనివారం ఉదయం నుంచి సాయంత్రం వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని వినియోగదారులు గమనించాలని అలియాబాద్ విద్యుత్ ఎఇ శ్రీనివాస్గౌడ్ సూచించారు. శామీర్పేట మండలంలోని మజీద్పూర్ గ్రామంతో పాటు ఆ పరిధిలోని కొన్ని పరిశ్రమలకు విద్యుత్ సరఫరా శనివారం ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 5వరకు అంతరాయం ఉంటుందని అన్నారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.



శంషాబాద్‌లో శుక్రవారం రాత్రి జరిగిన సదర్ ఉత్సవాల్లో భాగంగా దున్న రాజులను అలకరించి ఊరేగింపులో పాల్గొన్న యాదవులు,సాయి యాదవ్,పిల్లన గోయిల శేఖర్ యాదవ్,రవి యాదవ్,గున్న యాదవ్,తోకల శ్రీనివాస్ యాదవ్,తదితరులు గున్న రాజులను ఊరేగించారు.



కార్తీక శుక్రవారం సందర్భంగా ఘాన్సీ మియా గూడ గ్రామంలోని రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయంలో దీపాలంకరణ నిర్వహించారు.ఆలయ కమిటీ చైర్మన్ గుగ్గిళ్ల రామనాథం కార్తీక దీపారాధన కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఆలయ పూజారులు శ్రీశైలం,మల్లికార్జున్,జూనియర్ అసిస్టెంట్ మైపాల్ యాదవ్,స్థానికులు శివ ముదిరాజ్,ప్రసాద్,చారి,తదితరులు పాల్గొన్నారు.

## నీలిమ ఆసుపత్రి ప్రారంభించిన ప్రజాప్రతినిధులు

**ఘట్‌కేసర్, నవంబర్ 4, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మండలం వెంకటాపూర్ పంచాయతీ పరిధిలో జాతీయ రహదారికి సమీపంలో శుక్రవారం నీలిమ ఆసుపత్రిని ప్రారంభించారు. అనురాగ్ విశ్వవిద్యాలయం మెడికల్ కళాశాలకు సంబంధించి ఇక్కడ నీలిమ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (నిమ్స్) ఆసుపత్రిని అందుబాటులోకి తెచ్చారు. ఏయూ సీఈఓ నీలిమ, రైతుబంధుసమితి చైర్మన్-ఎమ్మెల్సీ డాక్టర్ పల్లా రాజేశ్వర్‌రెడ్డిలు రిబ్బన్ కత్తిరించి ఆసుపత్రిని ప్రారభించారు. రోగులకు ఔట్‌పెషెంట్ సేవలు ఉచితంగా అందిస్తున్నామని 330 పడకల సేవలు త్వరలో అందుబాటులోకి తెస్తామని నిర్వహకులు తెలిపారు. ఈకార్యక్రమంలో ఏయూ వీసీ రామచంద్రం, రిజిస్ట్రార్ సమీన్‌పాతిమా, పోచారం మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్‌రెడ్డి, ఆర్‌బిఎస్ సమన్వయకర్త కొంతం అంజిరెడ్డి, శ్రీబాలాజీ దేవస్థానం చైర్మన్ ఉదారి వేణుగోపాల్, ఎంపిటిసి నిరుడి రామారావు, మాజీ సర్పంచ్ దేశం బాల్‌రాజ్‌గౌడ్, సొసైటీ మాజీ డైరెక్టర్ బొక్క ప్రభాకర్‌రెడ్డి, నాయకులు నిరుడి శ్రీనివాస్, బుర్ర వెంకటేశ్‌గౌడ్, ఉదారి హరిబాబు, వార్డుసభ్యులు హరీష్, కృష్ణగౌడ్, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి : సర్పంచ్

**శివ్వంపేట, నవంబర్ 4 ప్రభాతవార్త:** రైతుల సంక్షేమంతోపాటు ప్రజల ఆర్థికాభివృద్ధికి కేసీఆర్ ప్రభుత్వం కృషి చేస్తుందని శివ్వంపేట మండలం ఏదుల్లాపూర్ గ్రామ సర్పంచి కల్లూరి కీర్తనహనుమంతరావు అన్నారు. శుక్రవారం ఏదుల్లాపూర్‌లో ప్రభుత్వం ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆమె ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, జెడ్పీటీసీ పబ్బా మహేష్ గుప్త నాయకత్వంలో గ్రామ పంచాయితీని అన్నివిధాలుగా అభివృద్ధి చేస్తామన్నారు. కార్యక్రమంలో కేహెచ్ఆర్ ట్రస్టు చైర్మన్ కల్లూరి హనుమంత రావు, ఉప సర్పంచి కల్లూరి పాండురంగం, వార్డు సభ్యులు భూరెడ్డి పద్మా వెంకట్‌రెడ్డి, వెలుగు సీసీ కల్లూరి మంజుల తదితరులు పాల్గొన్నారు.

### సమస్యలను వేగవంతంగా పరిష్కరిస్తున్నాము

శామీర్‌పేట నవంబర్4,ప్రభాతవార్త : వివిధ భాషా మైక్రోబ్లారింగ్ ప్లాట్‌ఫాం కూ యాప్ ఈ ఏడాది జనవరి నుండి యూజర్లు,గడిపిన సమయం మరియు ఎంగేజ్మెంట్ యొక్క పెరుగుదలతో 50మిలియన్ డౌన్లోడ్‌లను పొందింది.ఇన్‌స్టాల్‌ల పరంగా అధిక స్వీకరణ రేటు గత రెండు నెలల్లో గడిపిన సగటు సమయంతో ,ప్లాట్ ఫాం స్థానిక భాష మాట్లాడే పౌరులలో డిజిటల్ చేరికలను కొనసాగించింది.ఈ మైలురాయిని పురస్కరించుకుని కూ యాప్ సీఈఓ రాధాకృష్ణ మాట్లాడుతూ...50 మిలియన్ డౌన్లోడ్ మార్క్‌ను దాటుతున్నందుకు చాలా సంతోషిస్తున్నామన్నారు.భారతీయులు ఎదుర్కొంటున్న సమస్యను మేము పరిష్కరిస్తున్నామని చెప్పడానికి మా వేగవంతమైన వృద్ధి ,అడప్షన్ నిదర్శనమని అన్నారు.

## నేడు ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**నర్సాపూర్, నవంబర్ 4, ప్రభాతవార్త:** మండలంలో నేడు ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించనున్నట్లు నర్సాపూర్ పిఏసిఎస్ చైర్మన్ రాజుయాదవ్ తెలిపారు. నర్సాపూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయగా ఎమ్మెల్యే మదన్‌రెడ్డి ప్రారంబిస్తారని తెలిపారు. మొదట నర్సాపూర్‌లో ప్రారంభించగా తుజాల్‌పూర్, తిర్మలాపూర్, పెద్దచింతకుంట, ఆద్మాపూర్, నాగులపల్లి, ఇబ్రాహీంబాద్, కాగజ్‌మద్దూర్, నత్నాయపల్లి, ఆవంచ, ఎల్లాపూర్, రుస్తుంపేట్, చిప్పల్‌తుర్తి, అచ్చంపేట్, అమ్మద్‌నగర్ గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంబిస్తారని వివరించారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని పిఏసిఎస్ చైర్మన్ రాజుయాదవ్ సూచించారు. ఈ ప్రారంభోత్సవాలకు సర్పంచ్‌లు, ఎంపిటిసీలు, ప్రజా ప్రతినిధుల, నాయకుల, కార్యకర్తలు హాజరై విజయవంతం చేయాలని రాజుయాదవ్ కోరారు.

### స్పోర్ట్స్ ఐపిగా మారాలనదే లక్ష్యంగా పెట్టుకుంది

నాగారం నవంబర్4,ప్రభాతవార్త : భారతదేశపు టాప్ రేటెడ్ మల్టీప్లేయర్ క్రికెట్ గేమింగ్ యాప్ అయిన హిట్‌వికెట్,అత్యంత ఆసక్తికరమైన మల్టీప్లేయర్ క్రికెట్ స్ట్రాటజీ గేమ్ హిట్ వికెట్ సూపర్ స్టార్స్‌ని లాంచ్ చేసింది.ఒక వ్యూహంతో నడిచే గేమింగ్ స్టూడియోని సృష్టించడానికి,ప్రపంచవ్యాప్తంగా వంద కోట్లకు పైగా క్రికెట్ అభిమానులకు ప్రపంచ స్థాయి క్రికెట్ అనుభవాన్ని అందించడానికి హిట్‌వికెట్ ప్రైమ్ వెంచర్ భాగస్వాముల నుంచి ముప్పై లక్షల డాలర్ల నిధులు సేకరించింది.మల్టీప్లేయర్ యాక్సెస్ ఉండే మరిన్ని ఫీచర్లని జోడించడానికి స్టార్టప్ ఈ నిధులను ఉపయోగిస్తుంది.2020లో గేమింగ్ విభాగంలో ప్రధాని మోడీ ఆత్మనిర్భర్ భారత్ యాప్ ఇన్నోవేషన్ ఛాలెంజ్ విజేతలుగా నిలిచిన హిట్‌వికెట్ క్రికెట్ గ్లోబల్ అప్పిల్‌ని మొబైల్ గేమింగ్ అందుబాటులో మిళితం చేస్తుంది.మొదటి మొబైల్ ఈ స్పోర్ట్స్ ఐపిగా మారాలని లక్ష్యం పెట్టుకుందని పలవురు ప్రతినిధులు పేర్కొన్నారు.

## గ్రామానికి వచ్చిన నిధుల వివరాలు ఇవ్వాలి

**కొల్చారం, నవంబర్ 4 ప్రభాతవార్త:** మండల పరిధిలోని తుక్కాపూర్ గ్రామంలో శుక్రవారం బీజేపీ నాయకులు పంచాయతీ కార్యదర్శిని కలిసి గ్రామానికి 2014-15 ఆర్థిక సంవత్సరంనుండి జూన్ 30, 2022 వరకు వివిధ అభివృద్ధి పనులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విడుదల చేసిన నిధులు, కాంట్రాక్టర్లకు చెల్లించిన బిల్లులు, మొత్తం విలువ, చెల్లించాల్సిన బకాయిల మొత్తం విలువ, సంవత్సరం వారీగా వివరాలు ఇవ్వాలని సమాచార హక్కు చట్టం కింద కోరడం జరిగింది.

## రూ.30 లక్షలతో సిసి రోడ్డు పనులు ప్రారంభం

హైదరాబాద్, నవంబరు 4 ప్రభాతవార్త: బాగ్ అంబర్‌పేట డివిజన్‌లో ఎమ్ పిఎం లైన్‌లోని అజియా మసీదు వద్ద 30 లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా వేయనున్న సిసి రోడ్డు పనులకు శుక్రవారం ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ స్థానిక కార్పోరేటర్ పద్మావెంకటరెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆ ప్రాంతంలో పాదయాత్ర నిర్వహించి ప్రజలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు కాలనీలో కొన్ని చోట్ల వీధి దీపాలు వెలగడం లేదని చెట్ల కొమ్మలు ఎత్తుగా పెరిగాయని వాటిని తొలగించాలని కొత్త విద్యుత్ వైర్లు వేయాలని కోరారు. దీని వెంటనే ఎమ్మెల్యే స్పదించి సం బంధిత అధికారులతో చర్చించి సమస్యలను పరిష్కారిస్తానని హామీ ఇచ్చా రు. కార్యక్రమంలో అధికారులు, నాయకులు, కార్యకర్తలు, కాలనీవాసులు పాల్గొన్నారు.

### ఇండియన్ ఫార్మాసిస్ట్ అసోసియేషన్ అధ్యక్షుడిగా సాయిచంద్

**నిజాంపేట, నవంబర్ 4, ప్రభాతవార్త :** ఇండియన్ ఫార్మసిస్ట్ అసోసియేషన్ మెదక్ జిల్లా అధ్యక్షుడుగా నిజాంపేట మండల కేంద్రా నికి చెందిన చెర్వొరాల సాయిచంద్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సాయి చంద్‌ను జిల్లా అద్యక్షుడిగా నియమిస్తూ అసోసియేషన్ జాతీయ అధ్యక్షుడు అబయ్ కుమార్, రాష్ట్ర అద్యక్షుడు డాక్టర్ శివకుమార్ నియామక పత్రాన్ని అంజేశారు. జిల్లా అధ్యక్షుడిగా నియమించడంపై సాయిచంద్ జాతీయ, రాష్ట్ర సంఘం నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే పంటలకు మద్దతు ధర

### ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

**పెద్దశంకరంపేట, నవంబర్ 4 ప్రభాతవార్త:** ప్రభుత్వం ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాల్లోనే రైతులకు కనీస మద్దతు ధర లభిస్తుందని నారాయణ ఖేడ్ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని బుజ్రాన్‌పల్లి, జంబికుంట, రామోజిపల్లి, వీరోజిపల్లి, జుక్కల్, శివ్వాయిపల్లి, బూర్గుపల్లి, గొట్టిముక్కుల గ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం ఏ గ్రేడ్ ధాన్యానికి రూ. 2060, బి గ్రేడ్ ధాన్యానికి రూ.2040 కనీస మద్దతుధర చెల్లిస్తున్నట్లు పేర్కొన్నారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని ఆయన సూచించారు. అహర్నిషలు కష్టపడి పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్నారు. కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జంగం శ్రీనివాస్, మండల పరిషత్ ఉపాధ్యక్షులు లక్ష్మీ రమేష్, రైతుబంధు అధ్యక్షులు సురేష్‌గౌడ్, ఎంపీటీసీలు దత్తు, వీణ సుభాష్‌గౌడ్, నాయకులు విగ్రమ్ వేణుగోపాల్‌గౌడ్‌తో పాటు ఆయా గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు.



ధాన్యంలోని తేమ శాతాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి



సమస్యలు పరిష్కరించాలంటూ ధర్నా చేస్తున్న ఎస్ఎఫ్ఐ నేతలు

## విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి

**నర్సాపూర్, నవంబర్ 4, ప్రభాతవార్త:** విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్‌చేస్తూ శుక్రవారం నర్సాపూర్ అంబేద్కర్ చౌరస్తాలో ఎస్ఎఫ్ఐ ధర్నా నిర్వహించింది. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సంతోష్ మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యార్థులను ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 3వేల కోట్ల స్కాలర్‌షిప్‌లు, ఫీజురియంబర్స్‌మెంట్ బకాయిలున్నాయని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అంతేగాక హాస్టళ్లలో పాఠశాలల్లో కనీస వసతులు లేకపోవడంతో విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటేన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిదంగా మెస్, కాస్మోటిక్ చార్జీలు పెంచాలన్నారు, ప్రైవేటు స్కూళ్లల్లో అధికంగా ఫీజులు వసూలు చేస్తున్నారని దీనిని అరికట్టాలన్నారు. ఈ మేరకు ప్రభుత్వం వెంటనే స్పందించి విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. పరిష్కరించకుంటే సిఎం కెసిఆర్ ఇంటిని ముట్టడిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఉపాధ్యక్షులు జగన్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

### హెల్ప్‌లైన్‌లపై అవగాహన

**కొల్చారం, నవంబర్ 4ప్రభాతవార్త:** మెదక్‌జిల్లా మహిళ,శిశు, వికలాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రమైన కొల్చారంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ యతిరాజవల్లి అధ్యక్షతన మహిళ, శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల హెల్ప్‌లైన్‌ల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా శక్తి కేంద్రం జిల్లా అధికారి సంతోష మాట్లాడుతూ సమాజంలో మహిళలు ఎదుర్కుంటున్న సమస్యలు, బాల్య వివాహాలు, పనిచేసే చోట లైంగిక వేధింపుల గురించి వివరించారు. జాతీయ వయోవృద్ధుల హెల్ప్‌లైన్ క్షేత్రస్థాయి అధికారి బాల రాజు మాట్లాడుతూ తల్లిదండ్రులు ఎలాంటి వేధింపులకు గురైన వయోవృద్ధుల హెల్ప్‌లైన్ నెంబర్ 1467కి కాల్ చేస్తే సంబంధిత అధికారులు చర్యలు తీసుకుంటారని, అలాగే ఈ హెల్ప్‌లైన్ ద్వారా నిరాశ్రయ వృద్ధులకు ఆదరణ, వేధింపులకు గురవుతున్న పెద్దల సంరక్షణ, మానసిక భావోద్వేగాలకు సలహా, సూచనలు, చట్టపరమైన మార్గదర్శకత్వం, వృద్ధాశ్రమాలు, సంరక్షకులు, కాలక్షేప కేంద్రాల గురించి సమాచారం అందిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో లెక్చరర్లు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

### విద్యార్థులకు నోటుపుస్తకాలు పంపిణీ

**చిన్నశంకరంపేట, నవంబర్ 4, ప్రభాతవార్త:** విద్యార్థులు కష్టపడి చదవి ఉన్నత స్థానాలకు ఎదగాలని తాళ్లపల్లి రాజశేఖర్ స్వచ్ఛంద సంస్థ అధినేత తాళ్లపల్లి రాజశేఖర్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలలో విద్యార్థులకు నోటు పుస్తకాలను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువును ఇష్టపడాలని, విద్యార్థులు ప్రణాళిక ప్రకారం చదివి లక్ష్యసాధనలో ముందుకు వెళ్లాలని సూచించారు. అనంతరం ఖాజాపూర్ గ్రామంలో పేదలకు దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పోగుల రాజు, ఆకుల రాజు, మేడి స్వామి, వనం నర్సింలు, నరెందర్‌రెడ్డి, సురేష్ గౌడ్, సయ్యద్, దశరథం,మధు, రాజు యాదవ్, శ్రీనివాస్‌గౌడ్, బందెల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాలతో రైతులకు లాభం

**చిన్నశంకరంపేట,నవంబర్ 4, ప్రభాతవార్త:** రైతులు ఆరుగాలం కష్టించి పండించిన పంటకు మద్దతు ధర అందించి ఆదుకోవాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న కొనుగోలు కేంద్రాలతో రైతులకు లాభం చేకూరుతుందని మడూర్ సొసైటి చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు లక్ష్మారెడ్డిలు అన్నారు. శుక్రవారం మండల పరిధి మాందాపూర్ తండా, చెన్నాయలిపల్లి, మిర్జాపల్లి గ్రామాలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. కామారం గ్రామంలో కూడ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని సూచించారు. కార్యక్రమంలో ఎవో ప్రవిణ్, సొసైటి చైర్మన్ అంజిరెడ్డి, సర్పంచులు శారద, బాలమణి, శ్రీనివాస్‌రెడ్డి, పూలపల్లి యాదగిరి యాదవ్, ఎంపీటీసీ చంద్రం ప్రసాద్‌గౌడ్,నాయకులు బోయిని ప్రభాకర్,సుధాకర్, సంగని సంజీవులు తదితరులు పాల్గొన్నారు.



మాందాపూర్ తండాలో కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తున్న దృశ్యం



మాట్లాడుతున్న మన్నె బాలస్వామి

## ప్రభుత్వ పథకాలపై అవగాహన ఉండాలి

### టిఆర్ఎస్ కెవి జిల్లా ఉపాధ్యక్షుడు మన్నె బాలస్వామి

**చిన్నశంకరంపేట, నవంబర్ 4, ప్రభాతవార్త:** జిల్లా వ్యాప్తంగా వివిధ పరిశ్రమలలో పనిచేస్తున్న కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలపై అవగాహన అవసరం అని తెలంగాణ రాష్ట్ర సమితి కార్మిక విభాగం జిల్లా ఉపాధ్యక్షుడు మన్నె బాలస్వామి అన్నారు. శుక్రవారం ఆయన చిన్నశంకరంపేటలో మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులకు అందించే సంక్షేమ పథకాలపై కార్మికులకు అవగాహన అవసరం అని, ఇతర రాష్ట్రాల నుండి పనిచేసె కార్మికులకు కూడ కనీస అవగాహన లేదన్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వం కార్మికుల గురించి ఎన్నో పథకాలను ప్రవేశపెట్టినప్పటికి వాటిపై అవగాహన లేదని, కార్మికులకు సంక్షేమ పథకాల గురించి వివరించడానికి మెదక్ జిల్లా కేంద్రంలో జిల్లా కార్మిక మహాసభను త్వరలో ఏర్పాటు చేయన్నుట్లు ఆయన వివరించారు. ఈ సభ రాష్ట్ర నాయకుల సమక్షంలో జరుగుతుందని, కావున ఈ సభకు, అసంఘటిత రంగాల కార్మికులు హాజరై కార్మికులకు అవగాహన కల్పించాలని కోరారు.

### త్వరలో ఆర్టీసి ఆధ్వర్యంలో పెట్రోల్ బంక్ ప్రారంభం



మాట్లాడుతున్న డిపో మేనేజర్ రవిచందర్

**నర్సాపూర్, నవంబర్ 4 ప్రభాతవార్త:** టిఎస్ ఆర్టీసి నర్సాపూర్ డిపో అధ్వర్యంలో త్వరలో పెట్రోల్ బంక్‌ను ప్రారంబించనున్నట్లు మెదక్ డిపో మేనేజర్, నర్సాపూర్ డిపో ఇంచార్జీ రవిచందర్ తెలిపారు.శుక్రవారం నర్సాపూర్‌లోఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నర్సాపూర్ ఆర్టీసి డిపో పక్కన గల స్థలంలో పెట్రోల్ బంక్ ను ఏర్పాటు చేయగా త్వరలోస్థానిక ఎమ్మెల్యే సిహెచ్ మదన్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంబించనున్నట్లు తెలిపారు.ఈ పెట్రోల్ బంక్‌లో నాణ్యమైన పెట్రోల్ ,డీజిల్ లను ఎటువంటి అవక తవకలు లేకుండా విక్రయించనున్నట్లు తెలిపారు. ఈమేరకు స్థానిక ప్రజలందరు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా డిపోను సందర్శించి బస్ ల సర్వీస్ వివరాలను మేనేజర్ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు, మరింత ఆదాయం వచ్చి రాష్ట్రంలోనే ఆర్టీసి డిపోల లాబాల్లోనే ముందుండే విదంగ ఆకార్మికులు పనిచేయాలని ఆయన సూచించారు. ఈకార్యక్రమంలో డిపో ఇంచార్జీ నరెందర్, ఎమ్ఎఫ్ తిరుమలేష్, కంట్రోలర్ షాకయ్య, శ్యామ్‌సుందర్, సిస్టమ్ సూపర్ వైజర్ వెంకటేశ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



డ్రంకెన్ డ్రైవ్‌లో పట్టుబడిని వారికి కౌన్సిలింగ్ ఇస్తున్న సీఐ విజయ్

## మద్యం తాగి వాహనాలు నడిపితే జరిమానా

### -మెదక్ రూరల్ సిఐ విజయ్

**కొల్చారం, నవంబర్ 4 ప్రభాతవార్త:** మద్యం తాగి వాహనాలు నడిపితే జరిమానా తప్పదని మెదక్ రూరల్ సీఐ విజయ్ అన్నారు. కొల్చారం మండల పరిధిలో ఇటీవల డ్రంకెన్ డ్రైవ్‌లో పట్టుబడిని 35 మందిని శుక్రవారం మెదక్ కోర్టుకు తరలించారు. వారికి మెదక్ రూరల్ సీఐ విజయ్, కొల్చారం ఎస్ఐ సార శ్రీనివాస్‌గౌడ్ కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా విజయ్ మాట్లాడుతూ మద్యం తాగి వాహనాలు నడపం వల్ల ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. వాహన పత్రాలు తప్పనిసరిగా కలిగి ఉండాలని, కుటుంబ సభ్యులకోసమైనా మద్యం తాగకుండా వాహనాలు నడపాలని కౌన్సిలింగ్ నిర్వహించారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

### వివాహిత అదృశ్యం

**చిన్నశంకరంపేట, నవంబర్ 4, ప్రభాతవార్త:** వివాహిత అదృశ్యమైన సంఘటన మండల పరిధి గవ్వలపల్లి గ్రామంలో శుక్రవారం జరిగింది. ఎస్ఐ సుభాష్‌గౌడ్ కథనం ప్రకారం... గ్రామానికి చెందిన ఓ మహిళ(20)ను 10 నెలల క్రితం మెదక్ మండల రాస్‌పల్లి గ్రామానికి చెందిన యువకునికి ఇచ్చి వివాహం చేశారు. అక్టోబర్ 30న ఉదయం తల్లితండ్రులకు వద్దకు వెళ్లిన వివాహిత రాత్రి కుటుంబ సభ్యులతో కలిసి భోజనం చేసి నిద్రించింది. మరుసటి రోజు ఉదయం లేచి చూసేసరికి కూతురు కనిపించలేదు. చుట్టు పక్కల, బంధువుల ఇళ్లల్లో వెతికినా మహిళ ఆచూకీ లభించలేదు. తండ్రి ఫిర్యాదుమేరకు కేసు నమోదుచేసుకోని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలలోనే విక్రయించాలి

### రామాయంపేట సొసైటీ చైర్మన్ చంద్రం

**రామాయంపేట, నవంబర్ 4, ప్రభాతవార్త :** రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని రామాయంపేట పీఏసీఎస్ చైర్మెన్ బాదె చంద్రం అన్నారు. శుక్రవారం కాట్రియాల, కిషన్‌తాండా, సుతార్‌పల్లి గ్రామాలలో సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతుల ధాన్యం దళారుల చేతికి అందకుండా చేసేందుకే ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు మైలారం శ్యాములు, సుభాష్‌రాథోడ్, రాగి సంధ్య ఉమామహేశ్వర్, కాట్రియాల ఉప సర్పంచ్ స్రవంతి రాజేందర్, ఎంపిటీసీ బుజ్జి దేవేందర్, సొసైటీ సీఈవో పుట్టి నర్సింలు (గజ్వెల్), నాయకులు బిక్షపతి, వెంకట్, రామ్‌నాయక్, కొప్పుల రాజయ్య, వార్డు సభ్యులతో పాటు ఆయా గ్రామాలకు చెందిన రైతులు పాల్గొన్నారు.



ధాన్యం కొనుగోలుకేంద్రాన్ని ప్రారంభిస్తున్న పిఎసిఎస్ చైర్మన్ చంద్రం,సర్పంచ్ శ్యాములు

**ఝాన్సీలింగాపూర్‌లో...**

మండలపరిధిలోని ఝాన్సీ లింగాపూర్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సర్పంచ్ పంబల్ల జ్యోతి శ్రీనివాస్ శుక్రవారం ప్రారంభించారు. రైతులు ధాన్యాన్ని దళారులకు విక్రయించకుండా కొనుగోలు కేంద్రాలకు తరలించి గిట్టుబాటు ధర పొందాలని ఈ సందర్భంగా ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మానెగల్ల రామకిష్టయ్య, చాకలి పోచయ్య, సంజీవరెడ్డి, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్‌గృహకల్ప ఇళ్లల్లో సమస్యలు పరిష్కరించాలి

నార్సింగి, నవంబర్ 4 ప్రభాతవార్త : బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ గంధంగూడ రాజీవ్‌గృహ కల్ప ఇళ్లల్లోని సమస్యలు పరిష్కరించాలని పీసీసీ సభ్యులు బొర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్ తదితరులు కమీషనర్ వేణుగోపాల్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. శుక్రవారం ఉదయం రాజీవ్‌గృహకల్ప ఇంట్లో పైకప్పు శిథిలాలు పడి తీవ్రంగా గాయపడ్డ వ్యక్తిని కార్పోరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు పూలపల్లి కృష్ణారెడ్డితో కలిసి జ్ఞానేశ్వర్ ముదిరాజ్ పరామర్శించారు. అలాగే పాడైపోయిన ఇళ్లను, నీళ్ల, డ్రైనేజి సమస్యలతో సతమతం అవుతున్న ప్రజలకు ధైర్యం చెప్పారు. మీ ఇబ్బందులు పరిష్కారమయ్యేలా కాంగ్రెస్ పార్టీ పోరాడుతుందని భరోసా కల్పించారు. అనంతరం రాజీవ్ గృహ కల్ప ఇళ్లలోని సమస్యలు పరిష్కరించాలని కమీషనర్‌ను కోరారు. పేదలకు డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇస్తామని గప్పాలు కొట్టిన టీఆర్ఎస్ సర్కారు ఎనమిదిన్నరేళ్లు అవుతున్నా ఇంకా ఒక్కరికి కూడా రాజేంద్రనగర్ నియోజకవర్గంలో ఇవ్వలేదన్నారు. వేలాది మంది అర్హులుంటే పదుల సంఖ్యలో ఇస్తామంటే ఎలా కుదురుతుందన్నారు. టీఆర్ఎస్ కొత్త ఇళ్లు కట్టి ఇవ్వకుండా, కాంగ్రెస్ కట్టించిన రాజీవ్‌గృహ కల్ప ఇళ్లల్లో సమస్యలు పరిష్కరించకుండా పేద ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తుందన్నారు. శ్లాబుల శిథిలాలు కూలి ప్రజలు తీవ్రంగా గాయపడుతున్నా, చనిపోతున్నా పాలకులు, అధికారులలో చలనం రాకపోవడం దారుణమని మండిపడ్డారు. రాజీవ్‌గృహ కల్ప ఇళ్లల్లో సమస్యలు వెంటనే పరిష్కరించాలని, లేదంటే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు డి.నవీన్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## పుప్పాలగూడలో 8 నుంచి 11 వరకు రెజ్లింగ్ పోటీలు

నార్సింగి, నవంబర్ 4 ప్రభాతవార్త : మణికొండలోని పుప్పాలగూడ శివాలయం వద్ద ఈ నెల 8.వ,తేదీ నుంచి 11.వ,తేదీ వరకు తెలంగాణ కేసరి టైటిల్ రెజ్లింగ్ పోటీలు నిర్వహిస్తున్నామని రంగారెడ్డి జిల్లా రెజ్లింగ్ అసోసియేషన్ అధ్యక్షులు యాదయ్య, చైర్మన్ ఆంజనేయులు తెలిపారు. శుక్రవారం పుప్పాలగూడలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు సీనియర్ ఇంటర్ డిస్ట్రిక్ట్ రెజ్లింగ్ చాంపియన్‌షిప్-2022 పోటీల వివరాలను వెల్లడించారు. ఈ పోటీలలో పురుషులు, మహిళలు కూడా పాల్గొనవచ్చని తెలిపారు. 55.కేజీల నుంచి 90.కేజీల పహిల్వాన్లు ఓపెన్ చాలెంజ్, టైటిల్ వెయిట్ పోటీలలో తలపడవచ్చని వివరించారు. రెజ్లింగ్ పోటీల నిబంధనలకు లోబడి కేసరి టైటిల్ పోటీలు నిర్వహిస్తున్నామని, అందరూ ఈ నిబంధనలకు లోబడి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రెజ్లింగ్ ఇంటర్నేషనల్ కోచ్ కృష్ణ ముదిరాజ్, మణికొండ మున్సిపల్ చైర్మన్ కస్తూరి నరేందర్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## దళితుల స్మశాన వాటిక కబ్జాను అడ్డుకోవాలి

నార్సింగి, నవంబర్ 4 ప్రభాతవార్త : గండిపేట్ మండలం మంచిరేవుల గ్రామంలో ఉన్న దళితుల స్మశాన వాటిక కబ్జాను అధికారులు అడ్డుకోవాలని ప్రభుత్వ స్థలాలు, పార్కులు, రోడ్ల విస్తీర్ణ పోరాట కమిటీ కార్యదర్శి, అధ్యక్షులు రుద్రకుమార్, శ్రీకాంత్‌లు పేర్కొన్నారు. శుక్రవారం మంచిరేవుల గ్రామంలో కబ్జాకు గురవుతున్న దళితుల స్మశాన వాటికను పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ దశాబ్దాల తరబడి ఉన్న దళితుల స్మశాన వాటిక కొనసాగుతూ వస్తుందని, ఇటీవల కొంత మంది బడాబాబులు ఈ దళిత స్మశాన వాటికపై మట్టి పోసి కబ్జా చేస్తుండడం దారుణమన్నారు. ఈ స్మశాన వాటికను కబ్జాదారుల నుంచి కాపాడాలని దళితులు వెళ్లి రెవెన్యూ అధికారులకు విన్నవించినా స్పందించకపోవడం అన్యాయమన్నారు. స్మశాన వాటిక స్థలం ఎంత ఉందో సర్వే చేసి హద్దులు పాతాలని కోరినా స్పందన కరువైందన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి దళితుల స్మశాన వాటికను కబ్జాదారుల నుంచి కాపాడాలని, లేని ఎడల పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని, న్యాయ పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పద్మారావ్, రత్నం, శ్యామ్, సత్యనారాయణ, యాదగిరి, నర్సయ్య, రాములమ్మ, అనిత, మమత,శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

## కెమికల్ ఇంజనీర్లకు మంచి భవిష్యత్తు

### ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ చీఫ్ సైంటిస్ట్ శ్రీధర్

**నర్సాపూర్, నవంబర్ 4, ప్రభాతవార్త:** కెమికల్ ఇంజనీర్లకు దేశ విదేశాల్లో మంచి భవిష్యత్తు ఉందని హైదరాబాద్ ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ చీఫ్ సైంటిస్ట్ శ్రీధర్ అన్నారు. గురువారం బివిఆర్ఐటి ఇంజనీరింగ్ కళాశాలలో అంతర్జాతీయ కెమికల్ బయో ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీరింగ్ సదస్సును నిర్వహించారు. సదస్సుకు వివిధ పరిశ్రమల, విద్యాసంస్థల ప్రతినిధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ కెమికల్ ఇంజనీరింగ్ ప్రాముఖ్యతను తల్లిదండ్రులకు, పిల్లలకు అవగాహన కల్పించడం ముఖ్యమన్నారు. గౌరవ అతిథి కిరణ్ మాట్లాడుతూ విద్యార్థులు పాఠ్యాంశాలను. ఇష్టంగా నేర్చుకోవాలన్నారు. విష్ణు విద్యాసంస్థల చైర్మన్ కె.వి.విష్ణురాజు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం కళాశాలలో విద్యార్థులకు ఉపయోగపడే విధంగా జాతీయ, అంతర్జాతీయ సదస్సులను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్లు శ్రీకంటదిండ రవిశంకర్‌చౌదరి, ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మిప్రసాద్, కెమికల్ హెచ్ఓడి డాక్టర్ రాధిక తదితరులు పాల్గొన్నారు.

## భారత్ జోడో యాత్రను జయప్రదం చేయండి

### -బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యెల్లుగారి శ్రీనివాస్‌రెడ్డి

**కొల్చారం, నవంబర్ 4 ప్రభాతవార్త:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు నిర్వహిస్తున్న భారత్ జోడో యాత్రలో కౌడిపల్లి డివిజన్ ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతంచేయాలని పార్టీ బ్లాక్ అధ్యక్షులు యెల్లుగారి శ్రీనివాస్‌రెడ్డి కోరారు. భారత్ జోడోయాత్ర శనివారం ఆందోల్ నియోజకవర్గంలోని చౌటకూరు నుండి పెద్దాపూర్ వరకు కొనసాగుతుందన్నారు. అనంతరం రాహుల్‌గాంధీ ప్రసంగించనున్నారని తెలిపారు. అన్నివర్గాలను, మతాలను ఏకం చేసేందుకు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించడానికే రాహుల్ గాంధీ ఈ యాత్రను చేపట్టారన్నారు. రాహుల్‌గాంధీ రావడంతో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని శ్రీనివాస్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.

## హమాలీల నియామకానికి ఎమ్మెల్యే హామీ

### -ఉద్యమ కమిటీ అధ్యక్షుడు పుల్లబోయిన మల్లేష్

**కొల్చారం, నవంబర్ 4 ప్రభాతవార్త:** మండలంలోని చిన్నఘనపూర్ ఐఎంఎల్ డిపోలో 100 మంది హమాలీల నియామకానికి ఎమ్మెల్యే మదన్‌రెడ్డి హామీ ఇచ్చినట్లు ఉద్యమ కమిటీ అధ్యక్షులు పుల్లబోయిన మల్లేష్, కార్యవర్గ సభ్యులు మధుసూదన్‌రెడ్డి, లక్ష్మీనారాయణగౌడ్, సోమ నర్సింలులు తెలిపారు. శుక్రవారం కౌడిపల్లిలో ఎమ్మెల్యే మదన్‌రెడ్డిని ఆయన స్వగృహంలో చిన్నఘనపూర్‌కు చెందిన రెండు వందల మంది నిరుద్యోగ యువకులు కలవగా ఆయన అదనపు కలెక్టర్‌తో ఫోన్‌లో మాట్లాడి ఐఎంఎల్ డిపోలో పనిభారం ఎక్కువగా ఉన్నందున కొత్త హమాలీ లను నియమించుకోవాలని సూచించగా, అందుకు అదనపు కలెక్టర్ హామీ ఇచ్చి నట్లు చెప్పారు. కార్యక్రమంలో నిరుద్యోగ యువకులు, గ్రామస్థులు ఉన్నారు.

### అధిక సాంద్రత పద్ధతిలో పత్తిసాగు విధానం పై క్షేత్రప్రదర్శన

**రామాయంపేట, నవంబర్ 4, ప్రభాతవార్త :** మండలం కోనాపూర్ గ్రామానికి చెందిన నక్కసంజీవ్ ఈనే రైతు అధిక సాంద్రత పద్దతి పత్తి సాగుచేసిన విధానంను గురించి రైతులకు వ్యవసాయ శాఖ, ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలు అవగాహన కల్పించడం జరిగింది. ఇందులో బాగంగా రామాయంపేట సహాయ వ్యవసాయ సంచాలకులు వసంత సుగుణ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు రైతులు పత్తి సాగులో కొత్త పద్దతి అయిన టువంటి అధిక సాంద్రత విధానంలో పత్తిపంట వేయడం ద్వారా పంట దిగుబడి పెరగడంతోపాటు అధిక లాభాలు ఉన్నాయని తెలిపారు.

### కాసాని జ్ఞానేశ్వర్‌కు అభినందనలు తెలిపిన తెలుగు యువత నాయకులు

**మెదక్ మున్సిపాలిటీ, నవంబర్ 4 ప్రభాతవార్త:** టిటిడిపి రాష్ట్ర అధ్యక్షుడిగా నియమితులైన కాసాని జ్ఞానేశ్వర్‌కు తెలుగు యువత రాష్ట్ర ఉపాధ్యక్షులు రమేష్‌చందర్‌రావు, నాయకులు స్నేహిత్, సురేష్, రాకేష్‌లు అభినందనలు తెలిపారు. తెలుగు దేశం పార్టీకి తెలంగాణలో తిరిగి పునర్ వైభవం తీసుకురావడానికి నిర్ధేశించిన లక్ష్యాలకు అనుగుణంగా పనిచేయటానికి సిద్ధంగా ఉన్నామని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు.

### క్రికెట్ అభిమానులకు చక్కటి అవకాశం

నాగారం నవంబర్4,ప్రభాతవార్త : మిత్రులతో కలిసి ఇంటిపట్టునే సుఖంగా కూర్చుని అమేజాన్‌పై క్రికెట్ వరల్డ్ కప్ ఫెస్టివల్‌ను ఆస్వాదించండి క్రికెట్ యాక్సెసరీలు,స్పోర్ట్స్ టీవీలు,అప్లయెన్సులు,వీడియో గేములు,దుస్తులు మరిన్ని సామాగ్రులపై ఉత్కంఠభరితమైన ఆఫర్లతో ప్రపంచ కప్పు క్రికెట్ అభిమానులు ఆనందంగా ఆస్వాదించి నవంబర్ 4,6వరకు అగ్రశ్రేణి బ్రాండ్లపై 60శాతం వరకు డిల్స్‌ను పొందావచ్చుని వెల్లడించింది.

## అవుశాపూర్‌లో కల్లుగీత కార్మిక సంఘం కార్యవర్గం ఎన్నిక ఏకగ్రీవం



అవుశాపూర్‌లో కల్లుగీత కార్మిక సంఘం అధ్యక్షుడిగా రంగులు గౌడ్‌ను ఎన్నుకున్న దృశ్యం

**ఘట్‌కేసర్ రూరల్, నవంబర్ 4, ప్రభాతవార్త:** మండలంలోని అవుశాపూర్ నూతన కల్లుగీత కార్మిక సంఘం అధ్యక్షుడిగా దొంకెని రంగులు గౌడ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆ సంఘం ప్రతినిధులు శుక్రవారం నాడొక ప్రకటనలో తెలిపారు. కల్లుగీత కార్మిక సంఘం నూతన కార్యవర్గ కమిటీలో సంఘం ఉపాధ్యక్షుడిగా దొంకెని కుమార్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా బండారి పేంటేశ్ గౌడ్, సభ్యులుగా ఉట్కూరి శ్రీనివాస్ గౌడ్, బి. అశోక్ గౌడ్‌ను ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ కమిటీ నియమాక సమావేశంలో జిల్లా రైతు సంఘం సభ్యుడు దొంకెని బిక్షపతి గౌడ్, గ్రామ టీఆర్ఎస్ అధ్యక్షుడు దొంకెని శంకర్ గౌడ్, పంచాయతీ వార్డు సభ్యులు బొడిగె శ్రీనివాస్ గౌడ్, కోఆప్షన్ ఎ. నర్సింహులు గౌడ్, కల్లుగీత కార్మిక సభ్యులు పాల్గొన్నారు.

## కస్తూర్బాగాంధీ పాఠశాలను సందర్శించిన అధికారులు



రికార్డులు పరిశీలిస్తున్న అధికారులు

**జిల్లెడు చౌదరిగూడ, నవంబర్ 4,(ప్రభాతవార్త):** మండలంలోని కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలను శుక్రవారం జిల్లా అధికారులు సందర్శించారు. ఈ సందర్భంగా వసతి గృహంలో రికార్డులను వారు పరిశీలించారు. విద్యార్థులకు ప్రభుత్వం నుంచి అందిస్తున్న సదుపాయాల గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యా, ఉత్తీర్ణత శాతాలను పరిశీలించారు. విద్యార్థులకు అన్ని వసతులు కల్పించాలని తెలిపారు. పాఠశాల నిర్వహణపై వారు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎఎంఓ వెంకటయ్య, సీఎంఓ కృష్ణయ్య, జిసిడీఓ ఉషారాణి, పాఠశాల ప్రత్యేక అధికారి రాఘసుధ తదితరులు ఉన్నారు.

## మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం



ఆర్థిక సాయం అందజేస్తున్న ఐక్యత పౌండేషన్ సభ్యులు

**తలకొండపల్లి అక్టోంబర్ 4,ప్రభాతవార్త :** తలకొండపల్లి మండల వెల్జాల్ గ్రామపంచాయతీ పరిధిలోని చెన్నంపల్లి గ్రామానికి చెందిన బొచ్చుపల్లి పెద్ద కృష్ణయ్య రాత్రి మరణించడంతో విషయం తెలుసుకున్న సర్పంచ్ సంగీత శ్రీనివాస్ యాదవ్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి 3వేల రూపాయలను ఆర్థిక సహాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మస్క వెంకటయ్య కృష్ణయ్య, శ్రీశైలం యాదవ్, యాదయ్య, శేఖర్, అభిలాశ్ గౌడ్, రవి, పరంధాములు, తదితరులు పాల్గొన్నారు.

**గట్టుఇప్పలపల్లిలో :** మండల పరిధిలోని గట్టుఇప్పలపల్లి గ్రామానికి చెందిన మణెమ్మ చనిపోవడంతో ఈ విషయాన్ని తెలుసు కున్న సర్పంచ్ వారి ఇంటికి వెళ్లి పరామర్శించి ఖర్చులకు 2వేల రూపాయలను అందించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు ఎం. కృష్ణయ్య, రాజు, రాజశేఖర్, వెంకటేష్, పొల్రు, తదితరులు పాల్గొన్నారు.

**గౌరిపల్లిలో :** మండల పరిధిలోని గౌరిపల్లి గ్రామానికి చెందిన ఇమ్మరాసు రామయ్య మరణించడంతో సర్పంచ్ అనురాధ సరేందర్ గౌడ్ ద్వారా ఐక్యత ఫౌండేషన్ వాలంటీర్స్‌కి తెలియజేయడంతో ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి వాళ్ల కుటుంబానికి 5వేల రూపాయలను ఆర్థిక సాయంగా అతని భార్య ఇమ్మరాసు అంజమ్మకి అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అనురాధ నరేందర్ గౌడ్, వీరన్నపల్లి సర్పంచ్ నాగమణి లింగం గౌడ్, ఐక్యత ఫౌండేషన్ సభ్యులు నూనె రాఘవేందర్ ,మేక భరత్ రెడ్డి, బోయ కిషన్ , ఆర్. లక్ష్మణ్ మిన్నాల వినయ్, మాజీ ఎంపిటిసి బండారు లక్ష్మయ్య ,జల్లల అంజయ్య బొల్లం శివ బండారి వెంకటేష్ బండారు శ్రీను, ఈమ్మరాసు, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## అందరి అభివృద్ధి కోసమే దళితబంధు



వెంకటయ్యకు వాహనం అందజేస్తున్న ఎమ్మెల్యే

**జిల్లెడు చౌదరిగూడ నవంబర్ 4,(ప్రభాతవార్త):** రాష్ట్రంలోని ధళితుల అభివృద్ధి కోసమే ముఖ్యమంత్రి కెసిఆర్ దళితబంధు పథకాన్ని ప్రవేశ పెట్టారని షాద్‌నగర్ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ అన్నారు. శుక్రవారం జిల్లెడు చౌదరిగూడ మండలంలోని గుంజల్ పహాడ్ గ్రామానికి చెందిన వెంకటయ్యకు దళితబంధు పథకం ద్వార మంజూరైన వాహనాన్ని అందజేశారు. ప్రభుత్వం పూర్తి సబ్సిడీతో అందిస్తున్న వాహనాల ద్వార లబ్ది పొంది ఆర్థికంగ ఎదగాలని ఆయన ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు సుబాన్‌రెడ్డి, హన్మంత్‌రెడ్డి, వజ్రం, తదితరులు ఉన్నారు.

## పాఠశాల విద్యార్థులకు ఏకరూప దుస్తుల పంపిణీ

**బొంరాస్‌పేట్, నవంబర్4, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రప్రభుత్వం విద్యాశాఖ అధ్వర్యంలో విద్యార్థులకు అందిస్తున్న ఏకరూప దుస్తులను బొంరాస్‌పేట్ మండల పరిధిలోని ప్రాథమికోన్నత పాఠశాల ఏర్పుమళ్ళలో ప్రధానోపాధ్యాయులు పద్మరావు విద్యార్థులకు దుస్తుల పంపిణీ కార్యక్రమంను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు, తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలలో అందిస్తున్న సౌకర్యాల గురించి వారికి వివరించారు. ప్రభుత్వ పాఠశాలలో ఒత్తిడిలేని చదువును అందించడం, ఎలాంటి ఫీజులు ఉండవన్నారు. విద్యార్థులకు ఉచిత విద్యాతోపాటు ఉచిత పాఠ్యపుస్తకాలు, ప్రతి విద్యా సంవత్సరం ఉచితంగా రెండు జతల బట్టలు, మధ్యాహ్న భోజనం, ప్రతి విద్యార్థిపై ప్రత్యేకశ్రద్ధ తీసుకొని నాణ్యమైన విద్యాను అందించడం జరుగుతుందని అయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ అనంతయ్య, ఉపాధ్యాయులు నీలకంఠం, సురేష్, శ్రీను, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



ఏకరూప దుస్తులు అందిస్తున్న ఉపాధ్యాయులు.

# సదర్ ఉత్సవాలు విజయవంతం

- షాద్‌నగర్ యాదవ సంఘం తాలూకా అధ్యక్షుడు నడికూడ యాదగిరియాదవ్.
- ఎమ్మెల్యే అంజయ్యయాదవ్‌కు జ్ఞాపిక ప్రధానం

**షాద్‌నగర్, నవంబర్ 4, (ప్రభాతవార్త) :** షాద్‌నగర్ మున్సిపల్ పరిధిలోని 22వ వార్డులో వైభవంగా నిర్వహించిన యాదవ సదర్ సమ్మేళనం విజయవంతం చేయడం ఆనందంగా ఉందని టీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, షాద్‌నగర్ తాలూకా యాదవ సంఘం అధ్యక్షుడు నడికూడా యాదగిరి యాదవ్ అన్నారు. ఇటీవల నిర్వహించిన యాదవ సదర్ ఉత్సవాలు విజయవంతం కావడంతో యాదవ తాలూకా అధ్యక్షుడు నడికూడ యాదగిరియాదవ్ శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎమ్మెల్యే అంజయ్యయాదవ్‌ను కలిసి సదర్ సమ్మేళన జ్ఞాపికను అందజేసి శాలువాతో సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ మాట్లాడుతూ... కౌన్సిలర్ నడికూడ సరితా యాదగిరి యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సదర్ సమ్మేళనం కుల, మతాలకు అతీతంగా నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని, ఇలాంటి వేడుకలు మున్ముందు మరిన్ని నిర్వహించాలని వారిని అభినందించారు. మునుగోడు ఎన్నికల ప్రచారం చివరి రోజు ఉండటంతో ఈ సదర్ ఉత్సవాలకు రాలేకపోయానని ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ యాదవ సోదరులకు వివరించారు. ఈ కార్యక్రమంలో షాద్‌నగర్ మున్సిపల్ ఛైర్మన్ నరేందర్, మాజీ ఛైర్మన్ విశ్వం, కిషన్‌నగర్ సర్పంచి శ్రీశైలంయాదవ్, కౌన్సిలర్లు శేఖర్, మానసయాదగిరి, కట్టమైసమ్మ ఆలయ కమిటీ అధ్యక్షుడు భిక్షపతిముదిరాజ్, టీఆర్ఎస్‌వార్డు యువత అధ్యక్షుడు విప్పరి నరేష్, అలీ కాలనీవాసులు, యాదవ సంఘం నాయకులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే అంజయ్యయాదవ్‌కు జ్ఞాపికను అందజేస్తున్న నడికూడ యాదగిరి యాదవ్.

# నేటి సమాజంలో విద్యార్థులు మత్తులో నుండి బయటికి రావాలి

-చంచల్‌గూడ జైల్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ శివకుమార్ గౌడ్

**మొయినాబాద్, నవంబర్ 04, ప్రభాతవార్త :** సమాజంలో విద్యార్థులపై ఉన్న మత్తు ప్రభావం ఎంతో ప్రమాదకరమైనదని, విద్యార్థులు మత్తులో నుండి బయటికి రావాలని మండలంలోని చిల్కూర్ గ్రామ రెవెన్యూ పరిధిలోని కేజి రెడ్డి కళాశాల విద్యార్థులతో చంచల్‌గూడ జైల్ సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ శివకుమార్ గౌడ్ అన్నారు, శుక్రవారం కేజి రెడ్డి కళాశాలలో ఏర్పాటు చేసిన డిపార్ట్‌మెంట్ ఆఫ్ స్టూడెంట్ అఫైర్స్ వారు నిర్వహించిన సమాజంలో యువకులు ఉన్న మత్తు గూర్చిన కార్యాక్రమాన్ని నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా జిల్లా మెగా సర్వీస్ ఈవెంట్ చైర్‌పర్సన్. ఎల్ఎన్ రవికుమార్ యాదవ్, అడ్వకేట్ డిస్ట్రిక్ చైర్‌పర్సన్ ముక్కవరపు శ్రీదేవి, నవోదయ సంక్షేమ వేదిక, ఎన్‌జీవో హైద్రాబాద్ వారు హజరయ్యారు, ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి చంచల్‌గూడ చైల్ సూపరిండెంట్ ఆప్ పోలీస్ శివకుమార్ గౌడ్ మాట్లాడుతూ...మధ్యపానమే మత్తుకాదని, మన దగ్గర ఉండే సెల్‌ఫోన్ కూడ మత్తే అన్నారు, ముఖ్యంగా పురుషులు అమ్మాయిలను చూసేటప్పుడు మొదటి చూపే మమనది, రెండో చూపు మనది కాదన్నారు. మొదటి చూపు మనం చూసేదైతే, రెండోచూపు మళ్లి చూసావా అది నువ్వుకాదని ఆ టైంలో సైతాన్‌వస్తున్నాడని అన్నారు. నీలో నీ అంతరాత్మని అడుగు నీ రెండో చూపికి అర్థం ఏంటి అన్ని అన్నారు, సైతాన్ నీలో నాలో ప్రతి మగవాడిలో ఉంటాడని నీ అంతరాత్మకి నీ ఆలోచన విధానానికి మధ్య భేదాలు కలిగినప్పుడు మాత్రమే ఆ సైతాన్ వస్తాడని, విద్యార్థులు ఎప్పటికప్పుడు నిన్ను నీవు అదుపులో పెట్టుకోవాలన్నారు, నువు చూసే చూపుని బట్టి నీ కార్యరెక్టర్ ఏంటో చెప్పోచ్చన్నారు, మీరు నిత్యం ఉపయోగించే సెల్‌ఫోన్ కూడ మత్తు లాంటిదే అని అన్నారు, ఈ కార్యక్రమంలో కెజి రెడ్డి ప్రిన్సిపల్ వై. విజయలత మరియు ఎలాక్ట్రానిక్ కమ్యునికేషన్ ఇంజనీరింగ్ ఎచ్‌వోడి ఎమ్.ఎన్ నర్సయ్య, పాల్గోని సిఐ శివకుమార్ ను సన్మానించారు, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గోన్నారు.



విద్యార్థులతో మత్తు విడాలని మాట్లాడుతున్న చంచల్‌గూడ సిఐ శివకుమార్ గౌడ్,

# బాల్య వివాహాలను ప్రోత్సహిస్తే కఠిన చర్యలు

-చైల్డ్‌లైన్ కోఆర్డీనేటర్ వెంకటేష్

**కొడంగల్, నవంబర్ 4ప్రభాతవార్త** బాల్య వివాహాలను ప్రోత్సహిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని చైల్డ్‌లైన్ కోఆర్డీనేటర్ వై.వెంకటేష్ అన్నారు. శుక్రవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో మండల చైల్డ్ అడ్వైజరీ బోర్డు సమావేశం ఎంపీడీఓ పాండు అద్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతు బాలల సంరక్షణ తదితర అంశాలపై వివరించారు. 0-18 సంవత్సరాలలోపు పిల్లల పూర్తి బాధ్యత ప్రభుత్వానిదే అన్నారు. ఎంఈఓ రాంరెడ్డి మాట్లాడుతు కరోనా నేపథ్యంలో కొంత మంది పిల్లలు బడికి దూరంగా ఉండడంతో వారి సమస్యలు చాలా ఇబ్బందికరంగా ఉందన్నారు. డ్రాపౌట్ ఉన్న పిల్లలని తిరిగి బడిలో చేర్చుకోవడానికి సహకారం ఎల్లప్పుడు ఉంటుందన్నారు. కొడంగల్‌కు విద్యను అభ్యసించేందుకు వస్తున్న విద్యార్థులకు సమయానికి అనుకూలంగా బస్సుల సౌకర్యం లేకపోవడంతో డ్రాపౌట్ అవడం జరుగుతుందన్నారు. ప్రధానంగా చౌదర్‌పల్లి, రుద్రారం, నాగారం గ్రామాల నుంచి బస్సు సమయానికి రావాలని పేర్కొన్నారు. అలాగే 10-17 సంవత్సరాల వయస్సు ఉన్న వారందరికి అందిస్తున్న కోవిడ్ వ్యాక్సిన్ సద్వినియోగం చేసుకోవాలన్నారు. పోలీసు అధికారి మాట్లాడుతూ... ఫోక్సో గురించి అవగాహన కల్పించారు. చైల్డ్‌లైన్ కోఆర్డీనేటర్ వెంకటేష్ మాట్లాడుతూ.. బాల్య వివాహాలు పిల్లలపై చాలా ప్రభావం చూపు తుందని, బాల్య వివాహాలు చేసినా, ప్రోత్సహించినా వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. గ్రామపంచాయతీల్లో వివాహ రిజిస్ట్రేషన్ తప్పక జరుగాలన్నారు. కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు, చైల్డ్‌లైన్ ఇంచార్జ్ ఎం. రమేష్‌లతో పాటు పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎంఈఓ రాంరెడ్డి

## సీబీఎఫ్‌సీ సభ్యులుగా మహిపాల్‌రెడ్డి నియామకం

-బిజెపి నాయకుల ఆత్మీయ సన్మానం



సీబీఎఫ్‌సీ సభ్యులుగా నియమితులైన మహిపాల్‌రెడ్డిని సన్మానిస్తున్న ఘట్‌కేసర్ మున్సిపల్ బిజెపి నాయకులు

**ఘట్‌కేసర్, నవంబర్ 4, ప్రభాతవార్త:** కేంద్రీయ చలనచిత్ర ధృవీకరణ సంస్థ (సీబీఎఫ్‌సీ) సభ్యులుగా కొమ్మిడి మహిపాల్‌రెడ్డి నియమితులయ్యారు. ఘట్‌కేసర్ మున్సిపల్ చందుపట్లగూడకు చెందిన బీజేపీ సీనియర్ నేత-ఎన్ఎఫ్‌సీనగర్ మాజీ ఉపసర్పంచ్ మహిపాల్‌రెడ్డిని కేంద్ర సమాచార, ప్రసారశాఖ పరిధిలోని సెంట్రల్‌బోర్డ్‌ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ సభ్యులుగా సీబీఎఫ్‌సీ హైదరాబాద్ ప్రాంతీయ అధికారి నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈసందర్భంగా ఘట్‌కేసర్‌లోని బిజెపి కార్యాలయంలో మహిపాల్‌రెడ్డిని మున్సిపల్ అధ్యక్షులు విప్పర్ల హనుమాన్ ఆధ్వర్యంలో సన్మానించి అభినందించారు. పలువురు నాయకులు మహిపాల్‌రెడ్డిని శాలువా, పూలదండలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. బిజెపిలో కష్టపడి పని చేసే కార్యకర్తలకు తప్పక ప్రాధాన్యత ఉంటుందని హనుమాన్ పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా కార వ్యవర్గసభ్యులు సోమసాని రమేశ్, మున్సిపల్ ప్రధాన కార్యదర్శి గుండ్ల రామతీర్థ గౌడ్, నాయకులు చుక్కల రవిశంకర్, పడిగెం వీరేశ ం, బొక్క రవీందర్‌రెడ్డి, ప్రభంజన్‌గౌడ్, మధుసూధన్‌రెడ్డి, పల్లె శివ, మధు, చంద్రకాంత్, సాయిప్రసాద్, నరేశ్, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## మానవీయ విలువలు పెంపొందించుకోవాలి



కార్యక్రమంలో మాట్లాడుతున్న మనస్తత్వవేత్త అభిషేక్

**ఘట్‌కేసర్, నవంబర్ 4, ప్రభాతవార్త:** విద్యార్థులు నాయకత్వ లక్షణాలను అలవరచుకోవాలని మనస్తత్వవేత్త అభిషేక్ సింగంశెట్టి అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ కొండాపూర్‌లోని సంస్కృతి కళాశాలలో శుక్రవారం జరిగిన ప్రేరణ ప్రసంగ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. బిటెక్ మొదటి సంవత్సరం విద్యార్థుల ఇండక్షన్ కార్యక్రమంలో భాగంగా రెండోరోజు మోటివేషన్ నిర్వహించారు. ఈసందర్భంగా వక్త అభిషేక్ మాట్లాడుతూ మానవతా విలువలు, వ్యక్తిత్వ వికాసం, స్వీయవిశ్వాసం, నాయకత్వం, బలం, బలహీనతలను తెలుసుకొని ఏలాంటి భయాలకు తావులేకుండా ఏకాగ్రతతో కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను సాధించుకోవాలన్నారు. 4 సంవత్సరాల పాటు క్రమశిక్షణ, పట్టుదలతో చదువుకొని నైపుణ్యతను పెంపొందుతే మంచి ఉద్యోగ అవకాశాలు వస్తాయని ఆయన సూచించారు. ఈసందర్భంగా ఆయనను యాజమాన్యం శాలువాతో సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ఈకార్యక్రమంలో డైరెక్టర్ డాక్టర్ మల్లాది రమాకాంత్‌రెడ్డి, ప్రిన్సిపల్ డాక్టర్ జె.గోవర్దన్, డీన్ శివకేశవరెడ్డి, డాక్టర్ ఎం.రాజేశ్వర్‌రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారికి ఆర్థిక సాయం



గాయపడిన వారిని పరామర్శిస్తున్న శ్రీనివాస్ యాదవ్

**తలకొండపల్లి నవంబర్4,ప్రభాతవార్త :** తలకొండపల్లి మండల వెల్జాల్ గ్రామానికి చెందిన 14మంది మిడ్జిల్ మండల కేంద్రంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారిని శుక్రవారం టిఆర్ఎస్ సీనియర్ నాయకులు సిఎల్ శ్రీనివాస్ యాదవ్ పరామర్శించి మనోధైర్యం చెప్పారు. అనంతరం ఆర్థిక సాయంగా 20వేల రూపాయలను అందజేశారు. ఈ కార్యక్రమంలో యాదయ్య, మల్లేష్, సుల్తాన్ ,అభిలాశ్ గౌడ్, రాఘవేందర్, బాల్ చెన్నయ్య, పరందాములు, చెన్నకేశవులు, రవి, సాయి, తదితరులు పాల్గొన్నారు.

# మత్స్య పారిశ్రామిక సంఘంలో సభ్యత్వాలకు వినతి

-కమిషనర్‌ను కలిసిన ముదిరాజ్ నాయకులు

**ఘట్‌కేసర్, నవంబర్ 4, ప్రభాతవార్త:** మేడ్చల్ జిల్లా ఘట్‌కేసర్ మండలం ఎదులాబాద్ మత్స్య పారిశ్రామిక సహకార సంఘంలో అర్హులైన ముదిరాజ్ మత్స్యకారులకు సభ్యత్వాలు కల్పించాలని గ్రామ ముదిరాజ్ సంఘ నాయకులు శుక్రవారం తెలంగాణ రాష్ట్ర మత్స్యశాఖ కమీషనర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఎదులాబాద్ పంచాయతీ పరిధిలో 778 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న చెరువులు ఉన్నాయని మత్స్యపారిశ్రామిక సహకార సంఘంలో 293 మంది సభ్యులు ఉన్నారని ఇంకా 490 మంది సభ్యులకు అవకాశం ఉందని తెలిపారు. సంఘంలో సభ్యత్వాల కోసం 2016 నుంచి ధరఖాస్తు చేసుకోగా కాలుష్యం, కోర్టు కేసు ఉందని పేదమత్స్యకారులను కోర్టులు, కార్యాలయాల చుట్టూ తిప్పుతున్నారని గతంలో జారీ చేసిన జీఓ: 6 ప్రకారం విచారణ జరిపి తమకు సభ్యత్వాలు కల్పించాలని నాయకులు విజ్ఞప్తి చేశారు. ఎదులాబాద్ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు గూడెపు నర్సింగ్ రావు, ప్రధానకార్యదర్శి గట్టుపల్లి బిక్షపతి, మాజీ ఎంపిటిసి కందుల కుమార్, నాయకులు సత్తయ్య, వెంకట్‌నారాయణ, నరేశ్, బాల్‌రాజ్, మహిళలు కమీషనర్‌ను ఆయన ఆఫీసులో కలిశారు.



మత్స్యశాఖ కమీషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న ముదిరాజ్ సంఘం నాయకులు

## రాహుల్ గాంధీ వెంట నడిచిన అజీమ్



**తలకొండపల్లి నవంబర్4,ప్రభాతవార్త :** రాష్ట్రంలో కొనసాగుతున్న రాహుల్ గాంధీ జోడో యాత్ర సందర్భంగా తలకొండపల్లి మండల కేంద్రానికి చెందిన యూత్ కాంగ్రెస్ నాయకుడు అజీమ్‌ను ఏఐసిసి ప్రధాన కార్యదర్శి ,మాజీ ఎమ్మెల్యే వంశీ చంద్‌రెడ్డి రాహుల్ గాంధీతో పరిచయం చేశారు. అనంతరం కాసేపు రాహుల్ గాంధీ వెంట అజీమ్ నడిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..రాహుల్ గాంధీని కలుసుకోవడం చాలా సంతోషంగా ఉందని, లక్షలాదిమంది జనాల మధ్య రాహుల్ గాంధీ నడక సాగిస్తున్న తీరు అద్భుతం అనిర్వచనీయమని అజీమ్ కొనియాడారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అందరూ కలిసికట్టుగా పని చేస్తూ పార్టీని భుజ స్కందాలపై వేసుకొని రాబోయే కాలంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి కృషి చేస్తామని రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అవ్వడం ఖాయమని ఆయన అన్నారు.

## గ్రామ పంచాయతీ సిబ్బందికి దుప్పట్లు పంపిణీ



అవుశాపూర్ పంచాయతీ సిబ్బందికి తెలంగాణ గ్రామీణ బ్యాంకు వారు విరాళంగా అందజేసిన దుప్పట్లను పంపిణీ చేస్తున్న సర్పంచ్ కావేరి

**ఘట్‌కేసర్ రూరల్, నవంబర్ 4, ప్రభాతవార్త:** గ్రామాభివృద్ధిలో భాగస్వామ్యులు అయినటువంటి పంచాయతీ సిబ్బందికి తెలంగాణ గ్రామీణ బ్యాంకు వారు దుప్పట్లు పంపిణీ చేయడం హర్షించదగ్గ విషయమని గ్రామ సర్పంచ్ ఏనుగు కావేరి అన్నారు. ఘట్‌కేసర్ మండలం అవుశాపూర్‌లోని పంచాయతీ సిబ్బందికి తెలంగాణ గ్రామీణ బ్యాంకు వారు శీతాకాలాన్ని దృష్టిలో పెట్టుకుని శుక్రవారం దుప్పట్లు పంపిణీ చేశారు. గ్రామ సర్పంచ్ వై. కావేరితో పాటు గ్రామీణ బ్యాంకు మేనేజర్ సుధీర్ చేతుల మీదుగా పంచాయతి సిబ్బందికి దుప్పట్లు అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ తెలంగాణ గ్రామీణ బ్యాంకు వారు పంచాయతీ సిబ్బందికి దుప్పట్లు అందజేయడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఏలుసాని అయిలయ్య యాదవ్, కార్యదర్శి గౌతమి, వార్డు సభ్యులు కే. వీరేశం, బొడిగె శ్రీనివాస్ గౌడ్, కుశలవ రెడ్డి, పంచాయతీ కో ఆప్షన్ సభ్యులు నర్సింహ గౌడ్, నాయకులు ఏనుగు మశ్చేందర్ రెడ్డి, పి.సాయిలు, దయాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఉప్పల ట్రస్ట్ సాయం

**తలకొండపల్లి నవంబర్4,ప్రభాతవార్త :** తలకొండపల్లి మండల పరిధిలోని రాంపూర్ గ్రామానికి చెందిన కటికల కుమార్ యాదవ్ మూడు రోజుల క్రితం మరణించడంతో స్థానిక యువ నాయకుడు బోదాసు నరసింహ ద్వారా విషయం తెలుసుకున్న జడ్పీటిసి ఉప్పల వెంకటేష్ మృతుడి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 3వేల రూపాయలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి తిరుమణి నిర్మల శ్రీశైలం గౌడ్, ఉప సర్పంచ్ వై.మోహన్ రెడ్డి, యువ నాయకుడు బోదాసు నరసింహ, బచ్చు మనోహర్, పాల్గొన్నారు.

## టీడీ వ్యాక్సిన్‌పై అవగాహన సదస్సు : డాక్టర్ అమృత జోసఫ్



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీహెచ్ఓ ప్రభులింగం

**కొందుర్గు, నవంబర్ 4, (ప్రభాతవార్త) :** టీడీ వ్యాక్సిన్ తీసుకునేందుకు విద్యార్థుల్లో అవగాహన కల్పించాలని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ అమృత జోసఫ్ ఉపాధ్యాయులను కోరారు. శుక్రవారం స్థానిక ఎమ్మార్సీ మీటింగ్ హాల్‌లో టీడీ వ్యాక్సిన్‌పై ఉపాధ్యాయులకు ఏర్పాటు చేసిన అవగామన సదస్సుల్లో ఆమె మాట్లాడారు. ఈ నెల 7వ తేది నుంచి 19 వరకు అన్ని పాఠశాలల్లోని 10 నుంచి 16 సంవత్సరాల వయస్సు లోపు విద్యార్థులందరికి ఈ వ్యాక్సిన్ వేస్తామన్నారు. ఈ సమావేశంలో ఎంపీహెచ్ఓ ప్రభులింగం, ప్రధానోపాధ్యాయులు, సీఆర్‌పీలు పాల్గొన్నారు.

## బడి ఈడు పిల్లలను బడిలోనే ఉంచాలి : సర్పంచ్



సమావేశంలో మాట్లాడుతున్న సర్పంచ్ యాదయ్య

**దోమ. నవంబర్ 4 ప్రభాతవార్త :** బడియిడు పిల్లలందరిని బడిలోనే ఉంచాలని దోర్నాల్‌పల్లి సర్పంచ్ యాదయ్య సాగర్ అన్నారు. శుక్రవారం మండల పరిదిలోని దోర్నాల్‌పల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలోచైల్డ్‌లైన్ ఆద్వర్యంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు... ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లల హక్కులను కాపాడేందకు అందరు బాధ్యతగా ఉండాలని సూచించారు. గ్రామములో బాల్యవివాహాలు జరుగకుండా అందరు సహకరించాలని గ్రామస్తులను కోరారు. గ్రామంలో ఉన్న అంగన్‌వాడి కేంద్రములోని పిల్లలపరిరక్షణ, బాలింతల ఆరోగ్యం, గర్భిణీలగురించి చర్చించారు. గ్రామములోని పాఠశాలలోని పిల్లకు వేయించిన టీకాలు, పాఠశాలలోని సమ స్యల గురించిచర్చించారు. ఈ కార్యక్రమములో పాఠశాల ప్రధానోపాద్యాయులు వీరేశం, ఏడబ్లుటి కవిత, సురేఖ,, చైల్డ్‌లైన్ అధికారి రాములు, అంజిలయ్య, తదితరులు పాల్గోన్నారు.

## బిజెపిలో యువతకు ప్రాధాన్యత: ఎంపిపి

**ఘట్‌కేసర్, నవంబర్ 4, ప్రభాతవార్త:** భారతీయ జనతాపార్టీలో కష్టపడి పని చేసే కార్యకర్తలకు తప్పక గుర్తింపు లభిస్తుందని ఘట్‌కేసర్ ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి అన్నారు. సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ సంస్థ సభ్యులుగా ఘట్‌కేసర్ మున్సిపల్‌కు చెందిన కొమ్మిడి మహిపాల్‌రెడ్డి నియమితులు కాగా శుక్రవారం సన్మానించారు. ఘట్‌కేసర్ ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డితో పాటు పలువురు నాయకులు మహిపాల్‌రెడ్డిని శాలువాలతో సన్మానించి మిఠాయి తినిపించారు. ఈసందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ పార్టీలో పదవులు ఆశించకుండా ప్రజాసమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న మహిపాల్‌రెడ్డి సేవలను గుర్తించి కేంద్ర ప్రభుత్వం ద్వారా సీబీఎఫ్‌సీ సభ్యులుగా నియమించడం హర్షదాయకమన్నారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ బత్తుల రామలింగంగౌడ్, మాజీ ఉపసర్పంచ్ కొమ్మిడి దామోదర్‌రెడ్డి, వార్డు సభ్యులు బేలె సురేశ్, నాయకులు బసవరాజుగౌడ్, కోమటిరెడ్డి ప్రవీణ్‌రెడ్డి, కొత్తకాపు జైపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మహిపాల్‌రెడ్డిని సన్మానిస్తున్న ఎంపిపి సుదర్శన్‌రెడ్డి తదితరులు

## తెలుగు జనతా పార్టీ పరిగి నియోజకవర్గ అధ్యక్షుడిగా వెంకటస్వామి



**చౌడాపూర్ నవంబర్4,ప్రభాతవార్త :**
మండల కేంద్ర పరిధిలోని మరికల్ గ్రామానికి చెందిన తెలు గు జనతా పార్టీ పెద్దంశెట్టి వెంకటేశ్వర రావు మరియు దుర్గ చిన్న గౌడ్ సారాథ్యంలో తెలంగాణ తెలుగు జనతా పార్టీ పరిగి నియోజకవర్గ అధ్యక్షుడిగా వెంకటస్వామి ఏకగ్రీవంగా నియమించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వెంకటస్వామి మాట్లాడుతూ...బహుజనుల అందరిని ఏకతాటిపైకి తీసుకువచ్చి పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు.

## బాలబాలికలకు టిడి వ్యాక్సిన్లు వేయించాలి
### -తన్విరాజు ,జయమ్మ



**శంషాబాద్ నవంబర్4,ప్రభాతవార్త :**
10 నుండి 16 సంవత్సరాల బాలబాలికలకు టిడి వ్యాక్సిన్లు వేసే కార్యక్రమాన్ని త్వరలో నిర్వహించనున్నట్లు జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ నీరటి తన్విరాజు శంషాబాద్ ఎంపిపి జయమ్మ శ్రీనివాస్ తెలిపారు. మండల వైద్యాధికారి డాక్టర్ దివ్య ఆధ్వర్యంలో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ...ఈ నెల ఏడవ తేది నుండి 19వ తేది వరకు టిడి వ్యాక్సిన్ వేసే కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని పాఠశాల ఉపాధ్యాయుల విద్యార్థుల తల్లిదండ్రులు సహకరించాలని సూచించారు. బాలబాలికల్లో వచ్చే ధనుర్వాతము, డిప్తీరియా వ్యాధులు చూపకుండా ముందు జాగ్రత్త చర్యగా ఈ టీకాలు వేయించడం జరుగుతుందని తెలిపారు. పది సంవత్సరాల నుండి 16 సంవత్సరాల మధ్య వయస్సు ఉన్న బాలబాలికల తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఈ టీకాలు వేయించాలని వారు సూచించారు. ప్రమాదకరమైన ఈ వ్యాధులు చూడకుండా ఉండేందుకు గాను ప్రతి ఒక్కరికి టీకాలు వేయించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ సమావేశంలో ఎంపిడివో వసంత లక్ష్మి, ఎంఈఓ రామ్ రెడ్డి, వైద్యాధికారులు డాక్టర్ దివ్య, డాక్టర్ ప్రభాకర్, పాల్గొన్నారు.

## గతంలో తొలగించిన రేషన్ కార్డుదారులకు మళ్లీ అవకాశం
### -దూడల వెంకటేష్ గౌడ్

**శంషాబాద్ నవంబర్4,ప్రభాతవార్త :**
వివిధ కారణాల ద్వారా గతంలో రేషన్ కార్డులు రద్దు చేసిన వారికి తిరిగి మంజూరు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం అవకాశం కల్పించిందని నార్సింగి మార్కెట్ కమిటీ చైర్మన్ శంషాబాద్ మున్సిపల్ బిఆర్ఎస్ అధ్యక్షుడు దూడల వెంకటేష్ గౌడ్ తెలిపారు. గతంలో ఉన్న నిబంధనల ప్రకారం కారులో వాహనాలు టీవిలో కలిగి ఉన్న వారికి రేషన్ కార్డులు ప్రభుత్వం రద్దు చేయడం జరిగిందని అయితే మారిన పరిస్థితుల దృష్ట్యా గతంలో ఈ కారణాల ద్వారా రేషన్ కార్డులు కోల్పోయిని వారికి తిరిగి దరఖాస్తు చేసుకునే అవకాశాన్ని రాష్ట్ర ప్రభుత్వం కల్పించినందున ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఎప్పుడు ప్రజా సంక్షేమ గురించి పేద ప్రజల అభ్యున్నతి కోసం పాటుపాడే ముఖ్యమంత్రి కెసిఆర్ గతంలో రేషన్ కార్డులు కోల్పోయిన వారికి తిరిగి ఇవ్వాలని ఆదేశించినందున అర్హులైన వారందరూ తిరిగి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అందరికి అందాలనే మంచి ఉద్దేశంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నందుకు వెంకటేష్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. పేదల కోసం నిరంతరం ఆలోచించే ముఖ్యమంత్రి ఉండడం రాష్ట్ర ప్రజల అదృష్టం అని ఆయన పేర్కొన్నారు.

## ఉపాధ్యాయులు బందెప్ప,నాణ్యనాయక్‌ల మృతి తీరని లోటు
### -ఎంఈఓ రాంరెడ్డి


ఉపాధ్యాయుల సంస్మరణ సభలో పాల్గొన్న సంఘం నాయకులు

**బొంరాస్‌పేట్,నవంబర్ 4ప్రభాతవార్త**
ఇటీవలే రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన టీఎస్‌యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి, దౌల్తాబాద్ మండల అధ్యక్షులు బందెప్ప, నాణ్యనాయక్‌ల మృతి ఉపాధ్యాయలోకానికి తీరని లోటని ఎంఈఓ రాంరెడ్డి, టీఎస్‌యూటీఎఫ్ సంఘం నాయకులు అన్నారు. శుక్రవారం మండలంలోని బొట్లోనితండా ఆశ్రమ పాఠశాలలో టీఎస్‌యూటీఎఫ్ మండలశాఖ ఆధ్వర్యంలో సంస్మరణ సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా టీఎస్‌యూటీఎఫ్ సంఘం నాయకులు మాట్లాడుతు సంఘం నిర్మాణంలో భాగంగా గతనెల 30న వికారాబాద్ జిల్లా కేంద్రంలో సమావేశానికి హాజరై తిరుగు ప్రయాణంలో మరణించడం విచారకరమన్నారు. వారి సేవలు మరువలేనివని కొనియాడారు. వారి ఆశయ సాధనలో మనమంతా ముందుండాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండలశాఖ అధ్యక్ష, కార్యదర్శులు రాజశేఖర్, గౌరారం గోపాల్, జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లేష్, కార్యదర్శి నరేందర్‌గౌడ్, టీయూపీఎస్ బాకారం చంద్రశేఖర్, అనితాభాయి, శ్రీహరిరెడ్డి, మల్లప్ప, శరణప్ప, విక్రంసింగ్, ఎల్‌హెచ్‌పిఎస్ నాయకులు సూర్యనాయక్, టీజేసీ జాన్ ప్రవీణ్‌కుమార్(బాబన్న) తదితరులు పాల్గొన్నారు.

## కుమ్మరిగూడలో ఘనంగా సదర్ ఉత్సవాలు

**షాబాద్, నవంబర్ 4, ప్రభాతవార్త :**
యాదవ సామాజిక వర్గం అత్యంత వైభవంగా నిర్వహించే పండుగ సదరు ఉత్సవాలని, యాదవులకు ఈ సదరు ఉత్సవం లక్ష్మీపూజ లాంటిదని షాద్‌నగర్ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ తెలిపారు. గురువారం రాత్రి మండల పరిధిలోని కుమ్మరిగూడ గ్రామంలో సర్పంచ్ పోనమోని కేతన రమేష్‌యాదవ్ ఆధ్వర్యంలో సదర్ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి షాద్‌నగర్ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్, షాబాద్ జడ్పీటీసీ పట్నం అవినాష్‌రెడ్డి హాజరయ్యారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... యాదవులకు ఈ సదరు ఉత్సవం లక్ష్మీపూజ లాంటిదన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు కోట్ల మహేందర్, నక్క శ్రీనివాస్‌గౌడ్, కౌకుంట్ల రాజేందర్‌రెడ్డి, గ్రామస్థులు తదితరులు ఉన్నారు.


దున్న పోతుల సయ్యాటలను వీక్షిస్తున్న షాద్‌నగర్ ఎమ్మెల్యే, షాబాద్ జడ్పీటీసీ

# రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రత్యేక దృష్టి

- పరిమితికి మించి ప్రయాణికలను తరలిస్తే కఠిన చర్యలు
- తాండూరు డిఎస్పీ శేఖర్ గౌడ్

**తాండూరు టౌన్, తాండూరు నవంబరు 4, ప్రభాతవార్త:**
రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందని తాండూరు డిఎస్పీ శేఖర్‌గౌడ్ తెలిపారు. వికారాబాద్ జిల్లా ధారూర్ మండలంలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదాన్ని దృష్టిలో ఉంచుకొని వికారాబాద్ జిల్లా ఎస్పీ కోటిరెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం తాండూరు డిఎస్పీ శేఖర్‌గౌడ్ స్థానిక డిఎస్పీ కార్యాలయంలో రవాణాశాఖ అధికారులు, ఆర్టీసి అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పీ శేఖర్‌గౌడ్ మాట్లాడుతూ.. రోడ్డు ప్రమాదాల నియంత్రణలో భాగంగా ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని తెలిపారు. ప్రైవేటు వాహన యజమానులు, డ్రైవర్లు తమ వాహనాలలో పరిమితికి మించి ప్రయాణికులను తరలించరాదని సూచించారు. ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని తెలిపారు. నిబంధనలు పాటించని వాహనదారులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. రవాణాశాఖ అధికారుల సలహా సూచనలు పాటిస్తూ ప్రమాదాల నివారణకు సహకరించాలని అన్నారు. ప్రైవేటు వాహనాల డ్రైవర్లు డ్రైవిగ్ లైసెన్స్‌తో పాటు వాహనానికి సంబంధించిన ధృవపత్రాలను కలిగి ఉండాలని సూచించారు. ప్రతి ఒక్కరు నిబంధనలు పాటించాలని, ప్రమాదాల నివారణపై దృష్టి సారించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాండూరు పట్టణ, రూరల్ సీఐ రాజేందర్‌రెడ్డి, రాంబాబు, రవాణాశాఖ అధికారి లావణ్య, అసిస్టెంట్ మేనేజర్ జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.


వివిధ శాఖల అధికారులతో మాట్లాడుతున్న డిఎస్పీ శేఖర్‌గౌడ్

# ప్రజా పాలన మరిచిన నాయకులను నిగ్గదీసి అడుగుతాం

- మున్సిపాల్ తీరుపై మండిపడ్డా వీర్లపల్లి శంకర్
- మురుగు కాలువలో పడి చిన్నారి మృతి చెందాడం చాలా బాధకరం


బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేస్తున్న వీర్లపల్లి శంకర్

**షాద్‌నగర్, నవంబర్ 4, (ప్రభాతవార్త) :**
షాద్‌నగర్ మున్సిపల్ అభివృద్ధి పథకంలో దూసుకుపోతుందని ప్రగాల్భాలు పలికే పాలక మండలి పూర్తిగా ప్రజాపాలన మరిచిందని, ఇలాంటి పాలను నిగ్గదీసి అడుగుతామని షాద్‌నగర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంఛార్జీ వీర్లపల్లి శంకర్ మున్సిపల్ తీరుపై తీవ్రస్థాయిలో మండి పడ్డారు. షాద్‌నగర్ మున్సిపల్ పరిధిలో గురువారం సాయంత్రం ముక్కుపచ్చలారని బాలుడు నిసార్ ఏడాదిన్నర కుమారుడు బాబు డ్రైనేజీ కాలువలో పడి దుర్మరణం పాలవడం చాలా బాధకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంఛార్జీ వీర్లపల్లిశంకర్ స్థానిక ప్రభుత్వాసుపత్రికి చేరుకొని వలస కార్మికుడు నిసార్‌ను ఓదార్చారు. తమ బాబు దారుణమైన పరిస్థితిలో చనిపోయాడాని కన్నీరు మున్నీరుగా విలపిస్తూ వీర్లపల్లి శంకర్‌కు వివరించారు. డ్రైనేజీ కాలువ వల్ల ప్రమాదం ఉందని పలుమార్లు అధికారులకు మొరపెట్టుకుంటే ఉచిత సలహాలు ఇస్తున్నారని పలువురు వీర్లపల్లి శంకర్ ముందు వివరించారు. ఈ సందర్భంగా వీర్లపల్లి శంకర్ నిసార్ కుటుంబానికి తక్షణ సహాయం కింద పదివేల రూపాయలను ఆర్థిక సహాయన్ని అందజేశారు. అనంతరం ఆయన స్థానిక మీడియాతో మాట్లాడుతూ... షాద్‌నగర్ మున్సిపల్ అవలంబిస్తున్న విధి విధాలన వల్ల మున్సిపాలిటీలో అడుగడుగునా సమస్యలే ఉన్నాయని, ఇలాంటి పాలక వర్గాన్ని నిగ్గదీసి అడగాలని ఆయన మండి పడ్డారు. మున్సిపాలిటీలో అభివృద్ధి శూన్యమని, కేవలం కొంత మంది అక్రమ సంపాదన పైనే దృష్టి పెట్టారని అన్నారు. కొత్తగా ఇండ్లు కట్టుకునే ఇంటి ఓనర్లను ఇబ్బందులు పెట్టి డబ్బులు దండుకుంటున్న మున్సిపాలిటీ పాలక వర్గం, కౌన్సిలర్లు ఇలాంటి సంఘటనలు చూసైన సిగ్గుపడాలని ఆయన తీవ్రస్థాయిలో విమర్శించారు. మున్సిపాలిటీ నిర్లక్ష్యం వల్లనే మన్న సోలీపూర్ ఘటన, నేడు ఈ కాలనీలో జరిగిన ఘటనలు జరిగాయని, వీటికి పూర్తి బాధ్యత మున్సిపల్ పాలకవర్గం, అధికారులే వహించాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, టీపీసీసీ సభ్యుడు బాబర్‌ఖాన్ మాట్లాడుతూ... షాద్‌నగర్ మున్సిపల్ నిర్లక్ష్యానికి ఒక నిండు ప్రాణం బలైపోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పక్కనే ఉన్న ఫంక్షన్‌హాల్ యాజమానులు ఫంక్షన్ హాల్ మురుగు నీరు వెళ్లడానికి తవ్విన గుంతలే ఈ ఘటనకు కారణమని వారిపై వెంటనే చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. నిసార్ కుటుంబానికి న్యాయం చేకపోతే మున్సిపల్‌పై యుద్ధమే చేస్తామని ఆయన హెచ్చరించారు. మున్సిపల్ నిర్లక్ష్యం వల్లనే ఇప్పటికే చటాన్‌పల్లి రైల్వేగేట్ వద్ద కార్మికులు చనిపోయారని, ఆ తర్వాత సోలీపూర్ వద్ద మున్సిపల్ తీయించిన గుంతల్లో పడి ముగ్గురు బాలురు మరణించారని, ఇప్పుడు ఈ ఘటన చోటు చేసుకుందని ఆయన వివరించారు. పాలక వర్గం బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు చెన్నయ్య, యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అందె మోహన్, ఖదీర్, ముబారక్ అలీఖాన్, నందిగామ శంకర్, అందె శ్రీకాంత్, తుపాకుల శేఖర్, హాజిపల్లి సుదర్శన్, లింగారెడ్డిగూడ ఆశోక్, శివ, నర్సింలు, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# రొడ్డు ప్రమాదంలో ఐదుగురు మృతి చెందడం బాధాకరం

-ఇవి ముమ్మాటికి ప్రభుత్వ హత్యలే
-ఒక్కో కుటుంబానికి రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి
-బాధిత కుటుంబాలను పరామర్శించిన టీపీసీసి రాష్ట్ర ఉపాధ్యాక్షులు రమేష్ మహరాజ్
-గిరిజన మృతుల కుటుంబాలను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలి
-బిజెపి జిల్లా ప్రధానకార్యదర్శి రమేష్ కుమార్


బాధిత కుటుంబాలను పరామర్శిస్తున్న యం.రమేష్, ధారాసింగ్

**పెద్దేముల్, నవంబరు 4, ప్రభాతవార్త:**
వికారాబాద్ జిల్లాలోని కెరెల్లి-బాచారం వద్ద జరిగిన రొడ్డు ప్రమాదంలో ఐదుగురు మృతిచెందడం చాల బాధకరమని టిపీసీసి రాష్ట్ర ఉపాధ్యాక్షులు యం. రమేష్ మహరాజ్ అన్నారు. శుక్రవారం పెద్దేముల్ మండలంలోని మదనంతాపూర్, రెగొండి గ్రామాలలో బాధిత కుటుంబాలను జడ్‌పిటిసి ధారాసింగ్‌తో కలిసి ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా యం,రమేష్ మహరాజ్, ధారాసింగ్ మాట్లాడుతూ...కెరెల్లి-బాచారం వద్ద ఉన్న రొడ్డు మలుపుల వల్ల ఎన్నో ప్రమాదాలు జరిగిన సంబందిత అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోకపోవడం దారుణమని అన్నారు. రొడ్డు మలుపును సరిచేయక ఎందరో మృత్యువాత పడుతున్న ప్రభుత్వం స్పందించకపోవడం సిగ్గుచేటని విమర్శించారు. ఒకే ప్రమాదంలో ఐదుగురు మృత్యువాత పడిన సంబందిత అధికారులు, ప్రజాప్రతినిధులు బాధిత కుటుంబాలకు అండగా నిలవకపోవడం అత్యంత దారుణమని అన్నారు. ఇవి ముమ్మాటికి ప్రభుత్వం చేయిస్తున్న హత్యలే అని ఆగ్రహం వ్యక్తంచేశారు. మృతిచెందిన ఒక్కో కటుంబానికి ప్రభుత్వం తరపున రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. భాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోకుంటే కాంగ్రెస్ పార్టీ తరపున పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు గోపాల్, తట్టెపల్లి యంపిటిసి శంకర్, నాయకులు మైఫూస్, రాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు.


బాధిత కుటుంబాలను పరామర్శిస్తున్న బిజేపి నాయకులు

## బాధిత కుటుంబాలను పరామర్శించిన బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్ కుమార్

బాచారం వద్ద జరిగిన ఘోర రొడ్డు ప్రమాదంలో ఐదుగురు మృత్యువాతపడిన ప్రభుత్వం పట్టించుకోకపోవడం సిగ్గుచేటని బిజెపి జిల్లా ప్రదానకార్యదర్శి యు. రమేష్ కుమార్ ఆరోపించారు. శుక్రవారం పెద్దేముల్ మండలం మదనంతాపూర్, రెగొండిలో భాధిత కుటుంబాలను జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మెన్ మురళిక్రిష్ణగౌడ్, సీనియర్ నాయకులు యం.నరేష్ మహరాజ్‌తో కలిసి ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంత పెద్ద సంఘటన జరిగిన ఒక్క ప్రభుత్వ అధికారి లేకపోవడం ఏంటని ప్రశ్నించారు. భాధిత కుటుంబానికి ఒక్కొక్కరికి రూ. 25 లక్షలు ఎక్స్‌గ్రేషియా చెల్లించి ఇంటికో ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. తీవ్రంగా గాయపడిన భాధితులకు మెరుగైన వైద్యసేవలు అందించాలని డిమాండ్ చేశారు. భాధిత కుటుంబాలకు న్యాయం చేసే విధంగా జిల్లా కలెక్టర్, ఆర్‌డిఓ, స్థానిక ఎమ్మెల్యేతో ఫోన్‌లో మాట్లాడినట్లు చెప్పారు. అంత్యక్రియల కోసం రూ.10 వేలు ఆర్థిక సహాయం అందజేసారు. వారి వెంట మండలపార్టీ అధ్యక్షులు సందీప్‌కుమార్, బంటారం భద్రేశ్వర్, రమేష్ సాగర్, మారుతిచారి తదితరులు ఉన్నారు.

## మనఊరు మనబడి పనులను పరిశీలించిన విద్యాధికారి


.పాఠశాలను పరిశీలిస్తున్న ఎంఈవో హరిశ్చదంర్

**దోమ.నవంబర్ 4 ప్రభాతవార్త :**
పాఠశాలకు మనఊరు మనబడి కార్యక్రమంలో మంజూరైన పనులను వెంటనే పూర్తి చెయ్యాలని దోమ మండల విద్యాదాకారి హరిశ్చందర్ తెలిపారు. శుక్రవారం మండల పరిదిలోని కిష్టాపూర్, బడెంపల్లి, కొండాయపల్లి, బుద్లాపూర్, బ్రాహ్మన్‌పల్లి, దిర్సంపల్లి, శివారెడ్డిపల్లి పాఠశాలలో జరుగుతున్న కౌంపండ్‌వాల్, కిచెన్ షెడ్, మరుగుదొడ్ల పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... పనులను ఆయా పాఠశాలల ప్రదానోపాద్యాయులు, గ్రామసర్పంచ్‌లు బాద్యతగా స్వీకరించి పనులను పూర్తి చేయించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బడెంపల్లి పాఠశాల ప్రదానోపాద్యాయులు కరుణాకర్‌రెడ్డి, ఆయా పాఠశాల ప్రదానోపాద్యాయులు తదితరులు పాల్గోన్నారు.

## భారత్ జోడో యాత్రలో పాల్గొన్న యూత్ కాంగ్రెస్ నాయకులు చేవెళ్ల మహేష్‌రెడ్డి

**శంకర్‌పల్లి, నవంబర్ 4, ప్రభాతవార్త :**
భారత్ జోడోయాత్రలో భాగంగా శుక్రవారం శంకర్‌పల్లి యూత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు చేవెళ్ల మహేష్‌రెడ్డి పాల్గొన్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలన్నారు.

## ఉత్తమ గ్రామపంచాయతీగా ఎంపిక చేయడంలో వివక్ష చూపుతున్న అధికారులు

**శంకర్‌పల్లి, నవంబర్ 4, ప్రభాతవార్త :**
ఉత్తమ గ్రామ పంచాయతీగా శంకర్‌పల్లి మండలం పొద్దటూర్ గ్రామాన్ని ఎంపిక చేయడంలో మండల అధికారులు వివక్ష చూపుతున్నారని శంకర్‌పల్లి మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు, పొద్దటూర్ గ్రామ సర్పంచ్ ఏనుగు నర్సింహ్మారెడ్డి ఆరోపించారు. శుక్రవారం మండల సర్వసభ్య సమావేశం జరిగి అనంతరం శంకర్‌పల్లిలో విలేకరులతో మాట్లాడుతూ... పొద్దటూర్ గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ది చేశానని తెలిపారు. గ్రామంలోని 900 ఇండ్లకు కరెంట్ స్తంబాలు కల్పించి వాటికి లైట్లు బిగించామన్నారు. ప్రతి ఇంటికి తాగునీటి సౌకర్యం, వాడుకునేందుకు నల్లాలు బిగించడం జరిగిందన్నారు. ప్రతి వార్డులో సీసీ రోడ్లు వేయడం జరిగిందన్నారు. పొద్దటూర్ పెద్ద చెరువుకు దాతల సహాయంతో నీటి కాలువను రూ.50 లక్షలతో నిర్మించడం జరిగిందన్నారు. దీంతో పెద్ద చెరువులో పుష్కలంగా నీరు చేరాయన్నారు. ప్రభుత్వం గ్రామానికి లక్ష రూపాయాలు కేటాయిస్తే అందులో 2లక్షలు కలిపి అభివృద్ది పనులు గ్రామంలో చేశానన్నారు. 100 శాతం మరుగుదొడ్లు నిర్మించడం జరిగిందన్నారు. పల్లె ప్రగతివనం, వైకుంఠదామం నిర్మించామన్నారు. ప్రభుత్వం నిధులు, దాతలు నిధులు కలిపి సుమారు ఐదు కోట్ల రూపాయాలతో హైదరాబాద్ ఆర్‌అండ్‌బీ రోడ్డు నుంచి పిల్లిగుండ్ల ద్వారా ప్రొద్దటూర్ వరకు సిసి రోడ్డు నిర్మానం పనులు జరుగు తున్నాయని త్వరలో ఈ రోడ్డు పూర్తవుతుందన్నారు. గ్రామంలో అన్ని సౌకర్యాలు ప్రజలకు కల్పించామన్నారు. అధికారులు తమ గ్రామాన్ని సందర్శించి పనులను చూసి తమ గ్రామపంచాయతీని జాతీయ స్థాయిలో ఎంపికకి అయ్యేలా చర్యలు తీసుకోవాలని సర్పంచ్ కోరారు.


సర్వసభ్య సమావేశానికి హాజరైన సర్పంచులు, ఎంపీటీసీలు

## ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి : ఎమ్మెల్సీ


పోచారం మున్సిపల్ 11 వ వార్డులో మొక్కను నాటి నీళ్లు పోస్తున్న ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి తదితరులు

**ఘట్‌కేసర్ రూరల్, నవంబర్ 4, ప్రభాతవార్త:**
పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటి సంరక్షణ చర్యలు చేపట్టాలని రాష్ట్ర రైతు బంధు సమితి అధ్యక్షుడు ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. పోచారం మున్సిపల్ పరిధిలోని అన్నోజిగూడ 11 వ వార్డులోని సర్వేనెంబర్లు 94,95లో ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి మొక్కలు నాటి నీళ్ల పోశారు. వెంకటాపూర్‌లో నీలిమ ఆస్పత్రిని ప్రారంభించిన అనంతరం పోచారం మున్సిపల్ పరిధిలోని వార్డులో హరితహారంలో భాగంగా నాటి నీళ్ల పోశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్తు తరాలకు మంచి వాతావరణం అందించడానికి మొక్కలు నాటి పెంచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి, వైస్ చైర్మన్ నానావత్ రెడ్యానాయక్, ఎంపీటీసీ రామరావు, కమిషనర్ ఎ. సురేశ్, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు కొంతం అంజిరెడ్డి, మున్సిపల్ తెరాస ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి శేఖర్, టీఆర్ఎస్ నాయకులు నర్రీ కాశీనాథ్, బొక్కా ప్రభాకర్ రెడ్డి, ఎస్. శ్రీనివాస్, బోయపల్లి సత్తిరెడ్డి, బి. రాజేశ్వర్ రెడ్డి, తిలక్ నాయక్, రాఘవేందర్, లక్ష్మణ్ యాదవ్, గోవింద్ నాయక్, సంతోశ్ నాయక్, ప్రణీత్ తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి రైతులందరం సంఘటితం కావాలి



సమావేశంలో మాట్లాడుతున్న భారతీయ కిసాన్ సంఘ్ జిల్లా అధ్యక్షుడు

**షాబాద్, నవంబర్ 4, ప్రభాతవార్త :**
సమస్యల పరిష్కారానికి రైతులందరం సంఘటితం కావాలని భారతీయ కిసాన్ సంఘ్ జిల్లా అధ్యక్షుడు గడిగె గజేందర్‌గౌడ్ తెలిపారు. శుక్రవారం మండల పరిధిలోని తాళ్లపల్లి గ్రామంలో రైతులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... సమస్యల పరిష్కారానికి రైతులందరూ సంఘటితం అవుతామన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీల్లో రైతులకు లక్ష రూపాయాల రుణమాఫీ, పంటల బీమా, ధరణిలో జరిగిన పొరపాట్లను ప్రభుత్వమే సరిదిద్దాలన్నారు. నవంబర్ 13న హైదరాబాద్‌లో తలపెట్టిన శక్తి ప్రదర్శన కార్యక్రమానికి ప్రతి గ్రామం నుంచి రైతులు భారీగా తరలి రావాలన్నారు. ఈకార్యక్రమంలో మండల కార్యవర్గ సభ్యులు కుమార్, రైతులు తదితరులు ఉన్నారు.

## విద్యార్థుల ఉత్తమ ఫలితాలకు తల్లిదండ్రుల సహకారం అవసరం


పాఠశాలలో నిర్వహించిన సమావేశంలో పాల్గొన్న విద్యార్థుల తల్లిదండ్రులు

**మేడ్చల్, నవంబర్ 4. ప్రభాతవార్త :**
విద్యార్థులు పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించాలంటే అందుకు తల్లిదండ్రుల సహకారం ఎంతో అవసరమని గుండ్లపోచంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రంగాచారీ కోరాడు. గుండ్లపోచంపల్లి మున్సిపాలిటిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం భారతీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు చెప్పిన చదువును అనుకరిస్తూ, ఇంటి వద్ద మరో సారు చదువుకునే విదంగా చూడాల్సిన బాధ్యత ప్రతి విద్యార్థి తల్లిదండ్రిపై ఉందన్నాడు. ముఖ్యంగా పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించడానికి తల్లిదండ్రుల సహకారం అవసరమని, ఉపాధ్యాయుల, తల్లిదండ్రుల భాగస్వామ్యంతోవిద్యార్థుల ప్రగతి సాధ్యమని తెలిపాడు. కార్యక్రమ అనంతరం తెలుగు, హిందీ, ఆంగ్లంలో గుండ్రని అక్షరాల చేతి వ్రాత కోసం మోటివేషన్ స్పీకర్, స్క్రిప్ట్ రైటర్ ఎజాస్ అహ్మద్ విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గోపీనాథ్, రవి కమార్, మోహన్ కుమార్, ప్రేమ్ కుమార్, అనిల్ కుమార్, రాజారావు, దామోదర చార్య, మధురమ్మ, ఫాతిమా, లక్ష్మి, ప్రేమలత, మమత, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఉప సర్పంచ్ నరేష్‌పై చర్యలు తీసుకోవాలి
### -సర్పంచ్ మాంగ్యా నాయక్ డిమాండ్

**మేడ్చల్, నవంబర్ 4. ప్రభాతవార్త :**
పంచాయతీ పాలకవర్గ సమావేశాలకు రాకుండా, చెక్కులపై సంతకాలు చేయకుండా తాత్సారం చేస్తున్న రాజబొల్లారం తాండ ఉప సర్పంచ్ భుక్య నరేష్‌పై అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని ఆ తాండ సర్పంచ్ ఎం. మాంగ్యా నాయక్ కోరాడు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ రాజబొల్లారం తాండలో ఎంబీ రికార్డులు చేసిన అభివృద్ధి పనుల చెక్కులపై, పారిశుధ్య పనుల చెక్కులపై ఆరు నెలలుగా ఉప సర్పంచ్ నరేష్ సంతకాలు చేయడం లేదని ఆరోపించాడు, అదే విదంగా గత మూడు పర్యాయాల పాలక వర్గ సమావేశాలకు హజరు కావడం లేదని, దీంతో పంచాయతీలో అభివృద్ధి పనులుకుంటు పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశాడు. ఈ విషయమే ఆరు నెలలుగా పలు మార్లు డీపీవో, ఎంపీవోకు ఫిర్యాదు చేయడంతో ఎంపీవో వినూత్న ఇటీవల తాండకు వచ్చి సర్పంచ్, పాలకవర్గ సభ్యుల పంచనామా తీసుకున్నారని, ఈ పంచనామాలో ఉప సర్పంచ్ వలన తాండకు ఎలాంటి పనులు జరుగడం లేదని, అతనిని పదవి నుండి తొలగించాలని పాలకవర్గం తెలియజేసిందని ఆయన పేర్కొన్నాడు. గతంలో ఉప సర్పంచ్‌పై వార్డు సభ్యులు అవిశ్వాసం పెట్టారని, ప్రస్తుతం స్టేపై అతను ఉప సర్పంచ్ పదవిలో కొనసాగుతున్నాడని, ఇప్పటికైనా డీపీవో, ఎంపీవో స్పందించి ఉప సర్పంచ్‌పై చట్టరీత్యా చర్యలు తీసుకుని పంచాయతీ అభివృద్ధికి తోడ్పడాలని సర్పంచ్ కోరాడు.

## బాలుడి హత్యకేసు నిందితుడికి ఉరిశిక్ష విధించాలి

**కొడంగల్,నవంబర్ 4ప్రభాతవార్త**
వికారాబాద్ జిల్లాలో కలకలం రేపిన అభం, శుభం తెలియని బాలుడు రజాఖాన్‌ను హత్య చేసిన నిందితుడికి ఉరిశిక్ష విధించాలని పట్టణాని చెందిన ముస్లీం సోదరులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం స్దానిక తహశీల్దార్ కార్యాలయంలో సిబ్బందికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు మున్సిపాలిటీ పరిధిలో గత శనివారం బాలుడిని కర్కశంగా హత్య చేయడం బాధకరమన్నారు. అన్యం, పుణ్యం ఎరుగని బాలుడి హత్య కేసును ఫాస్ట్‌ట్రాక్ కోర్డు ద్వారా నిందితుడికి ఉరిశిక్ష అమలు చేసేలా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా తగు చర్యలు తీసుకోవాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. కార్యక్రమంలో పట్టణానికి చెందిన మాజీ సర్పంచ్ ఎస్‌ఎం.గౌసన్, కొడంగల్ నయ్యూం, ఎస్ ఎస్.కె సలీం తదితరులున్నారు.


తహసీల్దార్ కార్యాలయ సిబ్బందికి వినతిపత్రం అందజేస్తున్న ముస్లీంలు